



PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267

తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 270, పేజీలు - 08






బుధవారం, మార్చి 18, 2026 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD

## ప్రశ్నోత్తరాలు లేకుండా అసెంబ్లీ సమావేశాలు

**- బీఆర్ఎస్ విమర్శలు, బీజేపీ వినూత్న నిరసన**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలు రెండో రోజు కొనసాగుతున్నాయి. మంగళవారం ఉదయం 10 గంటలకు శాసనసభ, శాసనమండలి ఉభయ సభలు తమ కార్యకలాపాలను మొదలుపెట్టాయి. అయితే, మొదటిరోజు షెడ్యూల్‌లో భాగంగా క్వశ్చన్ అవర్‌ను రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.

### ప్రశ్నోత్తరాలు రద్దు చేసిన స్పీకర్..

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలపై వెంటనే చర్చించాలని కోరుతూ బీఆర్ఎస్ వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టగా స్పీకర్ తిరస్కరించారు. సభలో ప్రశ్నోత్తరాలను స్పీకర్ రద్దు చేయడంతో కాసేపు గందరగోళం నెలకొంది. బీజేపీ ప్రజా ప్రతినిధులు అసెంబ్లీ బయట వినూత్న రీతిలో నిరసన తెలిపారు. బషీర్‌బాగ్ నుంచి అసెంబ్లీ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. రైతుల నుంచి సేకరించిన దరఖాస్తులను తోపుడు బండిపై ఉంచి అమరవీరుల స్థూపం వరకు తీసుకెళ్లి ప్రభుత్వం రైతుల పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ నిరసన తెలిపారు. బీజేపీ నేతలు రైతుల దరఖాస్తులతో సభలోకి వెళ్లేందుకు ప్రయత్నించగా వారిని అడ్డుకున్నారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వం పలు కీలక వార్షిక నివేదికలను సభా సమక్షంలో ఉంచనుంది. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ సమాచార కమిషన్ వార్షిక నివేదికలను సభకు సమర్పించనుండగా, మంత్రి శ్రీధర్ బాబు తెలంగాణ వాణిజ్య ప్రోత్సాహక సంస్థ లిమిటెడ్ (8వ నివేదిక), తెలంగాణ రాష్ట్ర చర్మ పరిశ్రమ అభివృద్ధి సంస్థ లిమిటెడ్ (4వ నివేదిక) నివేదికలను ప్రవేశపెట్టనున్నారు. ఈ నివేదికలపై సభలో చర్చ జరిగే అవకాశం ఉంది. ఉభయ సభల్లోనూ గవర్నర్ ప్రసంగంపై సభ్యులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

### మార్చి 20న తెలంగాణ బడ్జెట్..

నిన్న, నేడు గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో భాగంగా ప్రభుత్వ సమాధానం ఇస్తుంది. మార్చి 19న ఉగాది సందర్భంగా అసెంబ్లీకి సెలవు. మార్చి 20న తెలంగాణ బడ్జెట్‌ను ఉభయ సభలలో ప్రవేశపెడతారు. మార్చి 21న రంజాన్, 22న ఆదివారం సందర్భంగా సెషన్‌కు విరామం ప్రకటించారు. మార్చి 23 నుంచి రాష్ట్ర బడ్జెట్‌పై ఉభయ సభలలో చర్చ జరుగుతుంది.



### సమావేశాలకు మరికొన్ని రోజులు కావాలని కోరిన బీఆర్ఎస్

మార్చి 26న శ్రీరామనవమి, 29న ఆదివారం నాడు విరామం ఇచ్చారు. మార్చి 30న ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చ జరిపిన తరువాత రాష్ట్ర బడ్జెట్‌ను అసెంబ్లీ ఆమోదిస్తుంది. ఈ సెషన్లో ఒకరోజు ఉభయసభల్లోనూ మూసీ పునరుజ్జీవంపై ప్రభుత్వ నిర్ణయాలు, ప్రతిపక్షాల ప్రశ్నలు లేవనెత్తుతూ చర్చ జరగనుంది. రాష్ట్ర బడ్జెట్‌పై చర్చలకు ఈ సమయం సరిపోదని, మరికొన్ని రోజులు సభ నిర్వహించాలని బీఆర్ఎస్ కోరింది. ఆదివారాలు అయినప్పటికీ మార్చి 22, 29 తేదీల్లో సభను నిర్వహించాలని, అదే విధంగా మార్చి 31 వరకు సమావేశాలను కొనసాగించాలని బీఆర్ఎస్ నేతలు కోరారు.

## దీదీ హ్యాట్రిక్ ఖాయమా.?

**- సువేందుతో మమత ఢీ**

**- మొత్తం 291 మందితో టీఎంసీ పూర్తి జాబితా**

**- భవానీపూర్ నుంచి బరిలోకి దిగుతున్న సీఎం మమతా**



కోల్కతా (ప్రశ్న న్యూస్) పశ్చిమ్ బెంగాల్‌లో శాసనసభ ఎన్నికల్లో పోటీచేసే తమ అభ్యర్థుల జాబితాను ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ మంగళవారం విడుదల చేసింది. మొత్తం 294 స్థానాలకు గాను టీఎంసీ 291 స్థానాల్లో పోటీ చేస్తున్నట్లు తెలిపింది. డార్జిలింగ్ ప్రాంతంలోని 3 సీట్లలో అనిత్ థాపా నాయకత్వంలోని బీజీపీఎం పోటీ చేయనున్నట్లు వెల్లడించింది. ఇక, మమతా బెనర్జీ తన సొంత నియోజకవర్గం భవానీపూర్ నుంచి బరిలో దిగుతున్నట్లు ప్రకటించారు. ఈ స్థానం నుంచి బీజేపీ సువేందు అధికారి పేరును ఖరారు చేసిన సంగతి తెలిసిందే. దక్షిణ కోల్‌కతాలోని భవానీపూర్‌లో 2011 నుంచి వరుసుగా మమత విజయం సాధిస్తూ వస్తున్నారు. ఇక, గత ఎన్నికల్లో దీదీ పోటీచేసిన నందిగ్రామ్‌లో ఈసారి టీఎంసీ నుంచి పవిత్ర కర్ పోటీచేస్తున్నారు. టీఎంసీ నుంచి బీజేపీలో చేరిన పవిత్ర కర్ జాబితా విడుదలకు కొన్ని నిమిషాల ముందే తిరిగి సొంతగూటికి చేరడం ఆసక్తికరంగా మారింది. ఒకప్పుడు మమతా బెనర్జీకి కుడిభుజంగా ఉన్న సువేందు నందిగ్రామ్‌లో ఆమెను ఓడించిన విషయం తెలిసిందే. పార్టీ అధికారంలోకి వచ్చినా సీఎం ఓటమిని ఎదుర్కొన్నారు. దీంతో భవానీపూర్ నుంచి విజయం సాధించిన శోభన్‌దేవ్ ఛటర్జీ అధినేత్రి కోసం త్యాగం చేశారు. ఆయన రాజీనామా చేయడంతో

2లో..

## సీఎం ఫైల్‌కే దిక్కులేదు, కాంగ్రెస్ మాటలు ఎవరు నమ్ముతారు?

**- అసెంబ్లీలో కాంగ్రెస్ పై కేటీఆర్ విమర్శలు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ శాసనసభ వేదికగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ సర్కార్‌పై విరుచుకుపడ్డారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పై విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా సీఎం సంతకం చేసిన 'ఆరు గ్యారంటీల' దస్త్రం ఎక్కడికి పోయిందంటూ ఆయన వేసిన ప్రశ్నలు సభలో కాకరేపాయి. ప్రసంగం ప్రారంభంలోనే ఆధ్యాత్మిక, చారిత్రక అంశాలను ప్రస్తావిస్తూ కేటీఆర్ సెటైర్లు వేశారు. "నేనే రాజు.. నేనే మంత్రి అని మిడిసిపడ్డ వారు ఎవరూ కూడా సంపదను మూటగట్టుకుపోలేరు. చరిత్రలో ఎందరో రాజులు దర్పాన్ని, గర్వాన్ని ప్రదర్శించారు కానీ ఏదీ శాశ్వతం కాదు. శిబి చక్రవర్తి లాంటి వారు ఇచ్చిన హామీని నిలబెట్టుకుని చరిత్రలో నిలిచారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటేనే పాలకులకు విశ్వసనీయత ఉంటుంది. ఎవరూ వెయ్యి ఏళ్లు ఉండరు, మేమూ పదేళ్లు అధికారంలో ఉన్నాం, ఇప్పుడు విపక్షంలో ఉన్నాం. ఇది అందరూ గుర్తుంచుకోవాలి" అని హితవు పలికారు.

### మాయమైన దస్త్రం.. సిట్‌కు డిమాండ్!

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభలో ఆరు గ్యారంటీలపై చేసిన తొలి సంతకాన్ని కేటీఆర్ టార్గెట్ చేశారు. "తొలి క్యాబినెట్‌లోనే ఆరు హామీలకు చట్టబద్ధత కల్పిస్తామన్నారు. బహిరంగ వేదికపై సీఎం సంతకం చేసిన ఆ దస్త్రం ఏమైంది? అది ఎఫ్ఎస్ఎల్ అగ్నిప్రమాదంలో కాలిపోయిందా? లేక మాయమైందా? ఆ

2లో..

## ప్రజాపోరాటాలు తప్పక విజయం సాధిస్తాయి

**- వెలుగుమట్ల ఘటనపై కవిత ట్వీట్**




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో సంచలనం సృష్టించిన వెలుగుమట్ల ఇళ్ల కూల్చివేతల వ్యవహారంలో ఎట్టకేలకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించిన సంగతి తెలిసిందే. అక్కడ ఇళ్లు కోల్పోయిన వారిలో కొంతమందికి ఇళ్ల పట్టాలు ఇస్తామని సర్కార్ ప్రకటించింది. ఈ ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత, విమర్శలు వెల్లువెత్తాయి. ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు వెలుగుమట్లకు చేరుకుని

2లో..

## ఏపీలో గ్యాస్ కొరత లేదు, ప్రజలు ఆందోళన చెందవద్దు

**- గ్యాస్ సరఫరాపై సీఎం చంద్రబాబు సమీక్ష**



- గ్యాస్ కొరతపై ప్రజలు ఆందోళన చెందవద్దన్న సీఎం చంద్రబాబు
- పైప్డ్ గ్యాస్ నెట్వర్క్‌ను విస్తృతం చేయాలని అధికారులకు ఆదేశం
- సిలిండర్ల డెలివరీ సమయాన్ని 1.5 రోజులకు తగ్గించాలని సూచన
- త్వరలో 'ఏపీ వన్' యాప్ ద్వారా పౌరసేవలు అందించేందుకు ప్రణాళిక

అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఊరటనిచ్చే వార్త చెప్పారు. రాష్ట్రానికి అదనంగా 24 వేల మెట్రిక్ టన్నుల ఎల్పీజీ అందుబాటులోకి వచ్చిందని, గ్యాస్ నిల్వలపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి రాష్ట్రంలో ఎల్పీజీ నిల్వలు, సరఫరా, పైప్డ్ గ్యాస్ నెట్వర్క్ వంటి కీలక అంశాలపై ఆయన ఉన్నతాధికారులు, పెట్రోలియం కంపెనీల ప్రతినిధులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 15 రోజులకు

2లో..

## మంత్రి సీతక్క శాఖలో రూ.8.5 కోట్ల గోల్ మాల్.?

**పోషణ్ అభియాన్ టెండర్లపై సందేహాలు**





**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** మహిళా, శిశు సంక్షేమ శాఖలో మరోసారి టెండర్ వ్యవహారం వివాదానికి దారి తీసింది. పోషణ్ అభియాన్ పథకం కింద అంగన్‌వాడీ కార్మికులకు మొబైల్ ఫోన్ల కొనుగోలు ప్రక్రియలో భారీ స్థాయిలో ఆర్థిక గోల్మాల్ జరిగిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. శాఖ ద్వారా మొత్తం 38,130 మంది అంగన్‌వాడీ సిబ్బందికి స్మార్ట్‌ఫోన్లు పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఇందుకోసం టెండర్లు పిలిచి, సుమారు రూ.54.19 కోట్ల వ్యయంతో సాంసంగ్ గెలాక్సీ ఎ06(4 జి బి/64 జిబి) మొబైల్ ఫోన్లను సరఫరా చేయాలని నిర్ణయించినట్లు అధికారిక పత్రాలు సూచిస్తున్నాయి. టెండర్ ప్రకారం ఒక్క ఫోన్ ధరను సుమారు రూ.14,213గా నిర్ణయించారు. అయితే ఇదే మోడల్ ఫోన్ మార్కెట్‌లో కేవలం రూ.11,999కే అందుబాటులో ఉండటం అనుమానాలకు తావిస్తోంది. మార్కెట్ ధర ప్రకారం లెక్కిస్తే మొత్తం కొనుగోలు విలువ రూ.45.75 కోట్లకు పరిమితం కావాల్సి ఉండగా, టెండర్ విలువతో పోలిస్తే దాదాపు రూ.8.44 కోట్ల అదనపు భారం ప్రభుత్వంపై పడుతున్నట్లు స్పష్టమవుతోంది. ఈ భారీ ధర వ్యత్యాసం వెనుక కారణాలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. టెండర్ నిబంధనలు, సరఫరా సంస్థ ఎంపికలో పారదర్శకత లేకపోవడం, మార్కెట్ ధరలను పరిగణనలోకి తీసుకోకపోవడం వంటి అంశాలు తీవ్ర విమర్శలకు దారి తీస్తున్నాయి. "ఒక్కో ఫోన్‌పై వేల రూపాయల అదనపు చెల్లింపులు ఎలా జరిగాయి.? ఈ రూ.8 కోట్లకు పైగా తేడా ఎక్కడికి వెళ్తోంది.?" అనే ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో గట్టిగా వినిపిస్తున్నాయి.

ఈ మొత్తం కమిషన్ రూపంలో ఎవరి జేబుల్లోకి వెళ్తుందో వెలికితీయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇదిలా ఉండగా, ప్రభుత్వ నిధుల వినియోగంలో బాధ్యతాయుత వైఖరి అవసరమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రజా ధనం వినియోగంలో పారదర్శకత లేకపోతే ఇలాంటి వివాదాలు మరింత పెరిగే అవకాశముందని హెచ్చరిస్తున్నారు. ఈ వ్యవహారంపై మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారుల నుండి స్పష్టత రావాల్సి ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి పూర్తి వివరాలు వెల్లడిస్తుందా.? లేక ఈ వివాదం మరింత ముదురుతుందా అన్నది వేచి చూడాలి.

## డ్రగ్స్ టెస్టులకు రేవంత్ రెడ్డి సిద్ధం

**- కేసీఆర్, కేటీఆర్ వస్తారా.?**

- తెలంగాణ రాజకీయాల్లో కలకలం రేపుతున్న డ్రగ్స్ వ్యవహారం
- డ్రగ్స్ విచ్చలవిడిగా దొరకడానికి పదేళ్ల బీఆర్ఎస్ పాలనే కారణమన్న మహేశ్ గౌడ్
- ప్రజాప్రతినిధులందరూ డ్రగ్స్ పరీక్షలు చేయించుకోవాలని వ్యాఖ్య
- ఫామ్‌హౌస్‌లో పట్టుబడింది మీ నాయకుడు కాదా? అని ప్రశ్న



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ కేసు తెలంగాణ రాజకీయాల్లో పెను దుమారం రేపుతోంది. ఈ అంశంపై శాసనమండలిలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. డ్రగ్స్ వ్యవహారంలో ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు. టీపీసీసీ చీఫ్, కాంగ్రెస్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ బీఆర్ఎస్ నేతలకు

2లో..

## గుండె ధైర్యమే వైసీపీ ట్రేడ్ మార్క్

**- ఒంగోలు నియోజకవర్గ కేడర్‌తో జగన్ భేటీ**

- వైసీపీ పాలనకు, బాబు పాలనకు మధ్య తేడాను ప్రజలు గమనిస్తున్నారని వ్యాఖ్య
- అమరావతి పనుల్లో విచ్చలవిడిగా అవినీతి జరుగుతోందని ఆరోపణ
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా తయారైందని ఆవేదన

అమరావతి (ప్రశ్న న్యూస్) తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నేడు ఒంగోలు నియోజకవర్గ కేడర్‌తో భేటీ అయిన వైసీపీ అధినేత జగన్, కూటమి ప్రభుత్వంపై తన విమర్శనాస్త్రాలకు మరింత పదును పెట్టారు. వైసీపీకి 'గుండె ధైర్యం' అనేది ఒక ట్రేడ్ మార్క్ అని విలువలు, విశ్వసనీయతే పార్టీకి పునాదులని ఆయన అన్నారు. తమ ఐదేళ్ల పాలనకు, ప్రస్తుత చంద్రబాబు పాలనకు మధ్య ఉన్న తేడాను ప్రజలు ఇప్పటికే గమనిస్తున్నారని జగన్ పేర్కొన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు కోవిడ్ వంటి కష్టాలు ఎదురైనా, ఆర్థిక ఒత్తిళ్ల మధ్య కూడా ఇచ్చిన మాట తప్పకుండా సంక్షేమ పథకాలను క్యాలెండర్

2లో..



## 800 కిలోల కుళ్లిన చికెన్ సీజ్

**- బార్లు, హోటళ్లకు సప్లై**

- ముషీరాబాద్‌లోని చికెన్ మార్ట్‌లో పోలీసుల తనిఖీలు
- షేక్ షకీల్ అనే వ్యక్తి కుళ్లిన చికెన్‌ను విక్రయిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు
- నిందితుడిని అదుపులోకి తీసుకున్న వారాసిగూడ పోలీసులు

2లో..



# 800 కిలోల కుళ్లిన చికెన్ సీజ్

**- బార్లు, హోటళ్లకు సప్లై**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఒకవైపు కల్తీ రాయుళ్లు రోజురోజుకూ తీవ్రంగా రెచ్చిపోతున్నారు. కనిపించిన ప్రతీ ఆహార పదార్థాన్ని కల్తీ చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఈ సమయంలోనే కుళ్లిపోయిన ఆహార పదార్థాలను కూడా ప్రజలకు అందిస్తూ వారి పాలిట యమదూతలుగా మారుతున్నారు. ఈ క్రమంలోనే హోటళ్లు, రెస్టారెంట్లలో చికెన్, మటన్ వంటి మాంసాలను రోజుల తరబడి నిల్వ ఉంచుతూ అవి కుళ్లిపోయిన తర్వాత వంట చేస్తున్నారు. ఇలాంటి ముఠానే ఇప్పుడు హైదరాబాద్‌లో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) అధికారుల తనిఖీల్లో దొరికిపోయింది. ముషీరాబాద్ పార్శిగుట్టలో బాపూజీనగర్‌లోని ఏ 1 ఫ్రెష్ చికెన్ మార్ట్‌పై వారాసిగూడ పోలీసులతో కలిసి జీహెచ్ఎంసీ అధికారులు దాడి చేశారు. ఈ తనిఖీల్లో 800 కిలోల కుళ్లిపోయిన చికెన్ మాంసాన్ని నిల్వ చేసినట్లు గుర్తించారు. ఆ షాపు ఓనర్ షేక్ షకీల్ పాడైపోయిన చికెన్‌ను అమ్ముతున్నట్లు పక్కా సమాచారం అందుకున్న పోలీసులు అక్కడ తనిఖీలు చేపట్టి దాన్ని సీజ్ చేశారు. ఇలా భారీ ఎత్తున నిల్వ చేసిన చికెన్‌ను.. హైదరాబాద్‌లో ఉన్న హోటళ్లు, రెస్టారెంట్లు, బార్‌లకు సరఫరా చేస్తున్నట్లు అధికారుల విచారణలో వెల్లడైంది. అయితే స్వాధీనం చేసుకున్న చికెన్ మాంసం దుర్వాసన రావడంతో పాటు అత్యంత అపరిశుభ్ర ప్రాంతంలో దాన్ని నిల్వ చేసినట్లు పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారులు గుర్తించారు. అక్కడ ఎలుకలు, పిల్లులు పరిగెడుతున్నాయని పేర్కొన్నారు. మరోవైపు ఏ 1 ఫ్రెష్ చికెన్ షాపు ట్రేడింగ్ లైసెన్స్ గడువు ముగిసిందని విచారణలో అధికారులు గుర్తించారు. అయితే లైసెన్స్ గడువు ముగిసి సంవత్సరం దాటిపోయినా రెన్యువల్ చేయించుకోలేదని అయినా అక్రమంగా కొనసాగిస్తున్నట్లు తేలింది. ఈ నేపథ్యంలోనే నిందితుడైన ఆ షాప్ యజమాని షేక్ షకీల్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు మరింత లోతైన దర్యాప్తు చేపట్టారు. ఒకవైపు ప్రస్తుత వేసవి కాలంలో రోజురోజుకూ చికెన్ ధరలు ఆకాశాన్ని అంటుతుంటే ఇలాంటి వాళ్లు కుళ్లిపోయిన మాంసంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఇలా కుళ్లిన చికెన్‌ను నగరంలోని హోటళ్లు, రెస్టారెంట్లకు సప్లై చేస్తున్నారనే విషయం తెలిసిన నగరవాసులు ఇప్పుడు భయం భయంగా బతుకుతున్నారు.

# డ్రగ్స్ టెస్టులకు రేవంత్ రెడ్డి సిద్ధం

బహిరంగ సవాల్ విసిరారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులంతా డ్రగ్ టెస్టుకు సిద్ధంగా ఉన్నారని ఆయన ప్రకటించారు. తొలి డ్రగ్స్ టెస్ట్ సీఎం రేవంత్ రెడ్డి చేయించుకుంటారని మహేష్ గౌడ్ అన్నారు.

### డ్రగ్స్ టెస్టులకు రేవంత్ రెడీ.. కేసీఆర్, కేటీఆర్ సిద్ధమా?

'తెలంగాణ ప్రజలకు ప్రజాప్రతినిధులు ఆదర్శంగా నిలవాలి. పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని డ్రగ్స్, గంజాయిపరం చేసిన ఘనులు బీఆర్ఎస్ నేతలు. డ్రగ్స్ రహిత రాష్ట్రంగా చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందుకోసం స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేసింది. డ్రగ్స్ కు మేం వ్యతిరేకంగా అని చెప్పేందుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి డ్రగ్ టెస్ట్ చేయించుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులంతా కూడా డ్రగ్స్ పరీక్షలకు వస్తారు. మరి బీఆర్ఎస్ నేతలు డ్రగ్స్ టెస్టుకు సిద్ధమా?. బీఆర్ఎస్ సభ్యులు తమ నాయకులైన ప్రతిపక్షనేత కేసీఆర్, కేటీఆర్‌లను కూడా డ్రగ్ టెస్టుకు తీసుకురాగలరా' అని మహేష్ కుమార్ గౌడ్ ఛాలెంజ్ చేశారు.

### మొయినాబాద్ డ్రగ్స్ కేసుతో సంబంధం లేదు..

డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం తాము చిత్తశుద్ధితో పని చేస్తున్నామని, తప్పు చేయని వారు భయపడాల్సిన అవసరం లేదని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. మొయినాబాద్ డ్రగ్స్ కేసును అడ్డుపెట్టుకుని రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారన్న బీఆర్ఎస్ ఆరోపణలను ఆయన తిప్పికొట్టారు. నేరస్తులు ఎవరైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు. ఈ సవాళ్లు, ప్రతిసవాళ్లతో శాసనమండలి దద్దరిల్లింది. రాజకీయ నేతల మధ్య మొదలైన ఈ 'డ్రగ్ టెస్ట్' వార్ ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఇంతకీ డ్రగ్స్ టెస్టుకు ఎవరు వస్తారో, ఎవరు దుమ్మా కొడతారని తెలంగాణ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిపై

# కేసీఆర్ సీరియస్

**- షోకాజ్ నోటీసులు జారీ చేసిన బీఆర్ఎస్**




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి బీఆర్ఎస్ బిగ్ షాక్ ఇచ్చింది. మెయినాబాద్ ఫాం హౌస్‌లో డ్రగ్స్ కేసుకు సంబంధించి ఆరోపణల నేపథ్యంలో రోహిత్ రెడ్డిక షోకాజ్ నోటీసులు జారీ చేసింది. వారం రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. గడువులోగా సంతృప్తికరమైన వివరణ ఇవ్వకపోతే ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని షోకాజ్ నోటీసుల్లో బీఆర్ఎస్ హెచ్చరించింది. డ్రగ్స్ కేసులో మీ ప్రమేయం ఉన్నట్లు మీడియా ద్వారా వార్తలు వచ్చాయి. అదే విధంగా పోలీస్ కేసు నమోదు అయిన నేపథ్యంలో క్రమశిక్షణ చర్యలు తీసుకోవడానికి నోటీసులు జారీ చేసినట్లు బీఆర్ఎస్ నోటీసుల్లో పేర్కొంది.

### నైతిక విలువలు పాటించడంలో విశ్వాసం

'మెయినాబాద్ ఫాం హౌస్‌లో జరిగిన ఘటనపై పలు మీడియా నివేదికలు మరియు ఇతర విశ్వసనీయ సమాచారం ద్వారా హైదరాబాద్ పరిసర ప్రాంతంలో జరిగిన ఒక సమావేశంలో మీరు హాజరై ఉండగా అక్కడ మాదక ద్రవ్యాలు వినియోగించబడ్డాయని ఆరోపణలు వెలువడిన విషయం పార్టీ ఉన్నత న్యాయకత్వం దృష్టికి వచ్చింది. ఈ వార్తలు విస్తృతంగా మీడియాలో ప్రసారం కావడంతో పాటు పార్టీకి మరియు ప్రజల్లో కూడా తీవ్ర ఆందోళన కలిగించాయి'అని బీఆర్ఎస్ నోటీసుల్లో పేర్కొంది. 'బీఆర్ఎస్ పార్టీ ఒక బాధ్యతాయుతమైన రాజకీయ సంస్థగా చట్టపరమైన నిబంధనలు, నైతిక విలువలు పాటించడంలో విశ్వాసం కలిగి ఉంది. అక్రమ కార్యకలాపాలు, ముఖ్యంగా మాదకద్రవ్యాల లేదా మత్తు పదార్తాల వినియోగం లేదా వాటిత ఏ విధమైన సంబంధం కలిగి ఉండటాన్ని పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుంది' అని బీఆర్ఎస్ నోటీసుల్లో తెలిపింది.

### వారం రోజుల్లో సమాధానం ఇవ్వాలి

'పై సంఘటనలో మీ హాజరు మరియు ప్రమేయం ఉందనే ఆరోపణలు పార్టీకి తీవ్రమైన అపకీర్తిని తెచ్చిపెట్టడమే కాకుండా పార్టీ ప్రతిష్ట మరియు విశ్వసనీయతకు భంగం కలిగించే అవకాశం కలిగించాయి. పై విషయాలను దృష్టిలో ఉంచుకుని పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశం మేరకు, ఈ నోటీసు అందిన తేదీ నుంచి 7 రోజులలోపు మీడియా ద్వారా వచ్చిన ఆరోపణలపై మీ జవాబు స్పష్టంగా వివరిస్తూ సమగ్రంగా లిఖితపూర్వక వివరణ సమర్పించవలసిందిగా మిమ్మల్ని ఈ నోటీసు ద్వారా ఆదేశిస్తున్నాం'అని బీఆర్ఎస్ వెల్లడించింది. 'ఈ విషయంపై పార్టీ నాయకత్వం సమగ్రంగా పరిశీలించి తుది నిర్ణయం తీసుకునే వరకు మీరు పార్టీ కార్యక్రమాలు మరియు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనకుండా ఉండవలసిందిగా ఆదేశిస్తున్నాం అని లేఖలో పేర్కొంది. ఈ నోటీస్ గడువులోపు సంతృప్తికరమైన వివరణ సమర్పించడంలో విఫలమైతే పార్టీ రాజ్యాంగం మరియు నియమావళి ప్రకారం మీపై తగిన క్రమశిక్షణాత్మక చర్యలు ఎటువంటి అదనపు నోటీసు లేకుండానే తీసుకోబడతాయని గమనించగలరు'అని బీఆర్ఎస్ నోటీసుల్లో పేర్కొంది.

# దీదీ హ్యాట్రిక్ ఖాయమా.?

భవానీపూర్ ఉప-ఎన్నికల్లో పోటీచేసి 59 వేలకుపైగా ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. గత ఎన్నికల్లో 221 స్థానాలతో వరుసగా మూడోసారి టీఎంసీ అధికారంలోకి వచ్చింది. బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు విడతల్లో పోలింగ్ జరగనుంది. కిందటిసారి బెంగాల్ ఎన్నికల్లో మాత్రం శాంతి భద్రతల సాకుతో ఏకంగా 8 దశల్లో పోలింగ్ నిర్వహించడంతో ఈసీ తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. టీఎంసీ అభ్యర్థుల జాబితా ప్రకటించిన అనంతరం మమతా బెనర్జీ మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో కిందటసారి కంటే అధిక స్థానాల్లో గెలుస్తామని, 226 కంటే ఎక్కువ సీట్లు వస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. భవానీపూర్‌లో భారీ మెజార్టీతో విజయం సాధిస్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. షెడ్యూల్ విడుదల చేసిన కొద్ది గంటల్లోనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ, కోల్‌కతా సీపీ సహా పలువురు అధికారులపై ఈసీ తప్పించడాన్ని ఆమె తప్పుబట్టారు. ఎన్నికల సమయంలో ఘర్షణలు సృష్టించడానికే బీజేపీ ఈ కుట్రకు తెరతీసిందని సీఎం ఆరోపించారు. ఆ పార్టీ తరపున ఈసీ మంచి ఆట ఆడుతోందని బీజేపీ కోసం ఎన్నికల అధికారులే ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. అనుకోని ఘటనలు జరిగితే అందుకు వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని మమతా హెచ్చరించారు. ౖ ాఝుఅఅవస ఎఎ +ఝఅశ్రీ

## ఏపీలో గ్యాస్ కొరత లేదు,ప్రజలు ఆందోళన చెందవద్దు

సరిపడా 14 వేల మెట్రిక్ టన్నుల ఎల్పీజీ నిల్వలు ఉండగా, తాజాగా విశాఖలో అదనపు స్టాక్ చేరడంతో సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేవని సీఎం భరోసా ఇచ్చారు. ఈకేవైసీ, ఓటీపీల సాయంతో గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌కు తరలించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా పంపిణీ జరిగేలా చూడాలన్నారు. గ్యాస్ సిలిండర్ల డెలివరీ సమయాన్ని ప్రస్తుతం ఉన్న దానికంటే తగ్గించి, కేవలం 1.5 రోజుల్లో వినియోగదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆస్పత్రులు, హాస్టళ్లు, దేవాలయాలకు గ్యాస్ కొరత రాకుండా చూడాలని, ప్రత్యామ్నాయంగా ఇండక్షన్ స్టవ్‌ల లభ్యతను కూడా పరిశీలించాలని సూచించారు.

### పైప్డ్ గ్యాస్ నెట్వర్క్ విస్తరణే లక్ష్యం

ఎల్పీజీ సరఫరాను పర్యవేక్షిస్తూనే, దీనికి శాశ్వత ప్రత్యామ్నాయంపై ముఖ్యమంత్రి దృష్టి సారించారు. రాష్ట్రంలో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సీజీడీ) నెట్వర్క్‌ను మరింతగా విస్తరించడం ద్వారా ప్రజలపై భారం తగ్గించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఏపీలో ఉత్పత్తి అవుతున్న సహజ వాయువును పైప్డ్ నెట్వర్క్ ద్వారా ప్రజల ఇళ్లకు చేర్చడంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (సీఎన్ జీ), పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్ జీ) వినియోగాన్ని గరిష్ఠంగా పెంచేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని పేర్కొన్నారు. గతంలో ఎల్ఎన్జీని ఏపీకి కేటాయించుకుని, రెండు సీజన్లలో పైప్ లైన్ ద్వారా కొండపల్లి వరకు తీసుకురాగలిగామని సీఎం గుర్తు చేశారు. తక్కువ వ్యయంతో కూడిన ఇంధనాన్ని వినియోగదారులకు అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఏజీ అండ్ పీ, భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్, జీజీపీఎల్, ఐఓసీఎల్, మెఘా గ్యాస్ వంటి సంస్థలు 198 సీఎన్జీ స్టేషన్ల ద్వారా గ్యాస్ సరఫరా చేస్తున్నాయని, 1.68 లక్షల గృహాలకు కనెక్షన్లు ఇచ్చే మౌలిక సదుపాయాలు ఉన్నాయని అధికారులు సీఎంకు వివరించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, అమరావతితో పాటు ఇతర పట్టణ ప్రాంతాల్లో పైప్డ్ గ్యాస్ నెట్వర్క్‌ను భారీగా విస్తరించేందుకు వెంటనే కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో సహకరించేలా పెట్రోలియం కంపెనీలతో మాట్లాడి, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని సూచించారు.

### 'ఏపీ వన్' యాప్‌తో సత్వర సేవలు

ఈ సమీక్షలో కేవలం ఇంధన అంశాలకే పరిమితం కాకుండా, పలు పాలనాపరమైన అంశాలపైనా సీఎం ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై వాహనదారులకు అవగాహన కల్పించాలని, వారికి సంక్షిప్త సందేశాలు పంపాలని సూచించారు. విద్యుత్ బిల్లుల చెల్లింపుల కోసం రూపొందిస్తున్న 'ఏపీ వన్ యాప్'ను త్వరితగతిన అందుబాటులోకి తేవాలన్నారు. ప్రభుత్వ శాఖలు 'డేటా లేక్', 'అవేర్' వేదికలను ఏ మేరకు వినియోగించుకుంటున్నాయో గుర్తించి, వేసవిలో తాగునీరు, వడగాల్పులు, పశుగ్రాసం వంటి అంశాలపై ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. మహిళలపై నేరాలు, డ్రగ్స్ నియంత్రణపై అత్యంత కఠినంగా వ్యవహరించాలని, స్వచ్ఛాంధ్ర లక్ష్యాల సాధనకు ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ ఉన్నతస్థాయి సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, ఐఅండ్ఐ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఇతర ఉన్నతాధికారులు, గెయిల్, ఓఎన్జీసీ, వివిధ పెట్రోలియం కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజాపోరాటాలు తప్పక విజయం సాధిస్తాయి

బాధితులకు అండగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేశాయి. ఈ క్రమంలోనే తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కూడా అక్కడికి చేరుకుని బాధితుల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ఎక్స్ వేదికగా సుదీర్ఘ పోస్ట్ పెట్టిన కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ట్వీట్ చేసిన కవిత 'ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో 750 మంది పేదల ఇండ్లను కూలగొట్టిన అరాచక కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ జాగృతి, ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు డా. విశారధన్ మహారాజ్ గారి ఆధ్వర్యంలో చేపట్టిన సంయుక్త పోరాటాల ఫలితంగా ప్రభుత్వం దిగివచ్చింది. ఇండ్లు కూల్చేసిన వారిలో 411 మందికి పట్టాలు ఇస్తామని ప్రకటించింది, ప్రజా పోరాటాలు తప్పక విజయం సాధిస్తాయనే విషయం నిరూపితమైంది. 750 మంది ఇండ్లు కూల్చివేసి కేవలం 411 మందికి మాత్రమే పట్టాలు ఇవ్వడంతో మిగతా బాధితుల్లో తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. తమకు అన్యాయం జరిగిందనే భావన వారిలో నెలకొన్నది. పట్టాల పంపిణీలో పారదర్శకత ఉండాలని, ప్రతి బాధితుడికి న్యాయం జరగాలనే లక్ష్యంగా వెలుగుమట్ల బాధితుల కోసం నిజ నిర్ధారణ కమిటీని ఏర్పాటు చేశాము. రిటైర్డ్ న్యాయమూర్తి నేతృత్వంలోని నిజ నిర్ధారణ కమిటీలో ఆర్మీ మాజీ అధికారి, ప్రొఫెసర్లు, న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలు, జర్నలిస్టులు భాగస్వాములు కావడం సంతోషంగా ఉంది. బాధితులకు న్యాయం జరిగే వరకు ఈ కమిటీ ప్రభుత్వం వెంటబడుతుంది. నిజ నిర్ధారణ కమిటీకి ప్రభుత్వం, ప్రభుత్వాధికారులు సంపూర్ణంగా సహకరించాలని డిమాండ్ చేస్తున్నా' అని కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు.

## సీఎం పైల్‌కే దిక్కులేదు, కాంగ్రెస్ మాటలు ఎవరు నమ్ముతారు?

మాయమైన దస్త్రం కోసం ప్రత్యేకంగా 'సిట్' వేయాలి" అని ఎద్దేవా చేశారు. సీఎం సంతకానికే దిక్కులేకపోతే, ప్రభుత్వం ఇచ్చే గ్యారంటీ కార్డులకు, డిక్లరేషన్లకు 'జీరో వ్యాల్యూ' అని ఘాటుగా విమర్శించారు.

### ఢిల్లీకి నిధులు ఇస్తున్నారా? తెస్తున్నారా?

కాంగ్రెస్ నేతల ఢిల్లీ పర్యటనలపై కూడా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. "కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి వెళ్లి నిధులు తెస్తారనుకుంటే ఇక్కడి నుంచి నిధులు ఇచ్చి వస్తున్నారు. బీఆర్ఎస్ హయాంలో కేంద్రం నుంచి నిధులు తక్కువగా వచ్చినా రాష్ట్రాన్ని ధీటుగా నిలబెట్టాం. మనది కేంద్రంపై ఆధారపడే రాష్ట్రం కాదు" అని స్పష్టం చేశారు. ఐటీ ఉద్యోగాల గణాంకాలపై కూడా కేటీఆర్ ప్రభుత్వాన్ని నిలదీశారు. 2023లో 9.46 లక్షలుగా ఉన్న ఐటీ ఉద్యోగుల సంఖ్య.. తాజా గవర్నర్ ప్రసంగంలో 9.39 లక్షలకు తగ్గిందని, అంటే కాంగ్రెస్ వచ్చాక 7 వేల ఉద్యోగాలు పోయాయని ఆయన ఆరోపించారు.

### విశ్వసనీయత కోల్పోయిన ప్రభుత్వం!

గవర్నర్ ప్రసంగానికి కనీస విలువ, విశ్వసనీయత లేకుండా చేశారని కేటీఆర్ మండిపడ్డారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు, ఆలోచనలు అందులో ప్రతిబింబించడం లేదని విమర్శించారు. ప్రజల ఆస్తుల విలువను జీరో చేశామని ప్రభుత్వం చెబుతోందని, కానీ వాస్తవానికి విశ్వసనీయత కోల్పోయిన ఈ ప్రభుత్వానికే జీరో వ్యాల్యూ ఉందని కేటీఆర్ తన ప్రసంగంతో సభలో కాంట్రవర్సీని రాజేశారు.

## గుండె ధైర్యమే వైసీపీ ట్రేడ్ మార్క్

ప్రకారం అమలు చేశామని గుర్తు చేశారు. సుమారు రూ. 2.7 లక్షల కోట్లను నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి చేరవేశామని, కానీ ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే అప్పులు రూ. 3.30 లక్షల కోట్లు దాటాయని విమర్శించారు.

జగన్ చేయగలిగింది బాబు ఎందుకు చేయలేకపోతున్నాడు? అనే చర్చ ఇప్పుడు ప్రతి ఇంట్లోనూ జరుగుతోందని ఆయన అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 'దోచుకో.. పంచుకో.. తినుకో..' అనే విధానం సాగుతోందని, అమరావతి పనుల్లో విచ్చలవిడిగా అవినీతి జరుగుతోందని ఆరోపించారు. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయం రావడం లేదని, ఆర్థిక పరిస్థితి అధ్వానంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం అవినీతి కోసమే వారు అధికారంలో ఉన్నారని, ఎన్నికల హామీలను గాలికొదిలేశారని మండిపడ్డారు. ఈ భేటీలో బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వంటి ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ క్రమబద్ధీకరణ పై ప్రత్యేక దృష్టి

**రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ చేసిన వాహనాలను టోయింగ్ వెహికల్స్ ద్వారా పార్కింగ్ ప్రదేశాలకు తరలింపు**

**భక్తులు తమ వాహనాలను పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే నిలుపుకోవాలని పోలీసు అధికారుల విజ్ఞప్తి.**




నంద్యాల(ప్రశ్న న్యూస్) శ్రీశైల క్షేత్రం నందు ఉగాది మహోత్సవాలు జరుగుతున్న సందర్భంగా వివిధ రాష్ట్రాల నుంచి శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారిని దర్శనం నిమిత్తం విచ్చేయుచున్న భక్తులతో శ్రీశైల క్షేత్రం రద్దీగా మారింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని భద్రతాపరంగా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. నంద్యాల ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ . యుగంధర్ బాబు ఆధ్వర్యంలో శ్రీశైల క్షేత్రం నందు పోలీస్ అధికారులు భక్తులకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా వాహనాల క్రమబద్ధీకరణకు మొబైల్ వాహనాలను ఉపయోగించడం ఇదివరకే రోడ్లపై వాహనాలు నిలపరాదని మీడియా ద్వారా దేవస్థానం వారి మైక్ అనౌన్స్మెంట్ ద్వారా తెలియజేయడం జరిగింది. కానీ కొంతమంది వాహనదారులు ఇతర వాహనాలకు ఇబ్బందికరంగా ట్రాఫిక్ అంతరాయం కలిగేలా రోడ్డుకు ఇరువైపులా వాహనాలు పార్క్ చేసుకోవడం జరిగింది. సదరు వాహనాలను పోలీస్ అధికారులు టోయింగ్ వెహికల్స్ ద్వారా పార్కింగ్ ప్రదేశాలకు తరలించడం జరుగుతుందని తెలియజేశారు. కావున భక్తులు తమ వాహనాలను రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ చేసుకోకుండా రింగ్ రోడ్డు వైపు గల విశాలమైన పార్కింగ్ ప్రదేశాలలో ఆర్టీసీ బస్టాండ్ వైపు గల పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే నిలుపుకోవాలని పోలీసు అధికారులు తెలియజేయడం జరుగుతుంది.

# ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

**- మీడియాను అడ్డుకున్న యూఎస్ పిజ్జా యాజమాన్యం**

**ఏలూరు** ఏలూరు ఆర్.ఆర్ పేటలోని యూ.ఎస్ పిజ్జా కో రెస్టారెంట్పై ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీల నేపథ్యంలో తనిఖీలను చిత్రీకరించేందుకు వెళ్లిన జర్నలిస్టులను అడ్డుకునే ప్రయత్నం చేయడం ఇప్పుడు నగరం మొత్తం చర్చనీయాంశంగా మారింది, మాజీ కార్పొరేటర్ జర్నలిస్టులతో వాగ్వాదానికి దిగారు మరింత వివాదానికి దారి తీస్తుంది. ఇదే సమయంలో రెస్టారెంట్ షట్టర్లు మూసివేసి లోపలే ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించడం అనుమానాలకు తావిస్తోంది. మేము లోపలి తనిఖీలు చేస్తుంటే ఎవరిని లోపలికి రానివ్వకుండా వాళ్లే షట్టర్లు మూసేసి ఉంచారని తర్వాత విషయం మాకు తెలిసిందని ఫుడ్ సేఫ్టీ అధికారులు అయితే చెబుతున్నారు. వీడియో చిత్రీకరించేందుకు ఎందుకు అనుమతించలేదు మీడియాను ఎందుకు అడ్డుకున్నారు? అయితే అక్కడ ఇంకేమైనా అసాంఘిక కార్యక్రమాలు చేపడుతున్నారా అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.? స్పెషల్ ఆపరేషన్స్ జరిగినప్పుడు పర్మిషన్ తీసుకోలేదని అంటే సరేగాని,, అధికారులు తనిఖీలు చేస్తున్నప్పుడు కూడా వీళ్లు షట్టర్లేసేసి ఎవరిని లోపలికి రానీయకుండా జులుం ప్రదర్శిస్తుంటే ...... దీని వెనక అర్థం పరమార్థం ఏమిటనేది తెలియాల్సింది. అక్కడే ఉన్న మరొక వ్యక్తి అతని కాసేపు నేను సెక్యూరిటీ ఆఫీసర్ అని కాసేపు సూపర్వైజర్ను అని హడావిడి చేయడమే కాకుండా నలుగురు యువకుల్ని అక్కడికి తీసుకుని వచ్చి దాదాగిరీ చేసేందుకు ప్రయత్నం కూడా చేశాడు..

## గుంటూరులో భారీ పెట్టుబడి

# మోసం బహిర్గతం?

**- 'నవ్యశ్రీ వారాహి బిజినెస్ కన్సల్టెన్సీ' పేరుతో కోట్ల రూపాయల వసూళ్లు!**

**గుంటూరు** నగరంలో మరో భారీ పెట్టుబడి మోసం వెలుగులోకి వచ్చింది. 'నవ్యశ్రీ వారాహి బిజినెస్ కన్సల్టెన్సీ'అనే సంస్థ పేరుతో ప్రజల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసి నిర్వాహకుడు పరారైన ఘటన సంచలనం రేపుతోంది. బాధితుల వివరాల ప్రకారం, పూర్ణచంద్రరావు అనే వ్యక్తి ఈ సంస్థను నడుపుతూ "20 నెలల్లో డబ్బులు రెట్టింపు చేస్తాం" అని ఆకర్షణీయమైన హామీలు ఇచ్చి వందలాది మందిని పెట్టుబడులకు ప్రోత్సహించాడు. ప్రారంభంలో కొంతమందికి సమయానికి చెల్లింపులు చేస్తూ నమ్మకం కలిగించాడు. దీంతో మరింత మంది పెద్ద మొత్తాల్లో డిపాజిట్లు పెట్టారు. అయితే గత రెండు నెలలుగా చెల్లింపులు పూర్తిగా ఆగిపోవడంతో అనుమానం వచ్చిన బాధితులు నిర్వాహకుడిని నిలదీశారు. ఈ క్రమంలో వ్యాపారంలో నష్టాలు వచ్చాయని చెప్పి పూర్ణచంద్రరావు పరారైనట్లు తెలుస్తోంది.

## కిక్కు ఎక్కితే ఏం తింటున్నారో

# తెలియదు కదా అనే ధైర్యం..!

**- రోగాలకు ఏ వన్..!**

హైదరాబాద్ పార్సీగుట్టలో ఏవన్ ఫ్రెష్ చికెన్ షాప్ పై సికింద్రాబాద్ టాస్క్ ఫోర్స్, జీహెచ్ఎంసీ అధికారుల సంయుక్త దాడులు నిర్వహించారు. చాలా రోజుల నుంచి నిలువ ఉంచిన చికెన్ అమ్ముతున్నట్లు అధికారులు గుర్తించారు. 800 కిలోల చికెన్ స్వాధీనం చేసుకున్నారు. వైన్స్, బార్, రెస్టారెంట్లకు సప్లై చేస్తున్నట్లు గుర్తించారు. గత జనవరి నెలలోనే లైసెన్స్ అయిపోయినట్లు నిర్ధారించారు. కేసు నమోదు చేసి షాపు నిర్వాకుడు షకిల్తోపాటు మరికొంతమందిని అదుపులోకి తీసుకున్నారు.

# గ్యాస్ సరఫరాలో పారదర్శకతకు ప్రాధాన్యం

**- రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**

**జయశంకర్ భూపాలపల్లి** ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్యాస్ సరఫరా పారదర్శకంగా, నిరంతరంగా కొనసాగాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. మంగళవారం భూపాలపల్లిలోని హెచ్‌పీ గ్యాస్, సింగరేణి కాలరీస్‌కు చెందిన గ్యాస్ ఏజెన్సీలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వినియోగదారులకు అందిస్తున్న సేవలు, గ్యాస్ సరఫరా విధానం, నిల్వల పరిస్థితి, భద్రతా ప్రమాణాలను సమగ్రంగా పరిశీలించారు. గ్యాస్ సిలిండర్ల నిల్వ, పంపిణీ విధానం, రికార్డుల నిర్వహణను పరిశీలించిన ఆయన వినియోగదారులకు సమయానికి గ్యాస్ సరఫరా అందించడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. వినియోగదారుల ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించడంతో పాటు భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలను పాటించాలని సూచిస్తూ, గ్యాస్ సరఫరాలో ఎలాంటి జాప్యం లేకుండా సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు. ఎల్పీజీ డీలర్లు వినియోగదారుల బుకింగ్ సీక్వెన్స్‌ను తప్పనిసరిగా పాటిస్తూ గ్యాస్ రీఫిల్స్‌ను సరఫరా చేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ క్రమాన్ని అతిక్రమించకూడదని ఆదేశించారు. జిల్లాలో గ్యాస్ కొరత ఎక్కడా లేదని ఆయన స్పష్టం చేశారు. అయితే సోషల్ మీడియాలో వస్తున్న అపోహలను నమ్మి కొందరు వినియోగదారులు అవసరానికి మించి బుకింగ్స్ చేస్తున్నారని తెలిపారు. ప్రజలు అసత్య ప్రచారాలను నమ్మకుండా అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని సూచించారు. ఈ తనిఖీ సందర్భంగా రోజువారీ బుకింగ్స్, డెలివరీస్, రీఫిల్ గ్యాస్ సరఫరా విధానాన్ని సమీక్షించారు. అదేవిధంగా జిల్లాలో గ్యాస్ నిల్వలు, బుకింగ్స్, ఆయిల్ కంపెనీల నుంచి రావాల్సిన సరఫరాపై పర్యవేక్షణ కోసం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# విలాసాగర్ లో సహజ వ్యవసాయ శిక్షణ

## 125 మంది రైతులకు భూసార కార్డులు పంపిణీ

**- మండల వ్యవసాయ అధికారి : కె. ప్రణీత**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్ ) జాతీయ సహజ వ్యవసాయ మిషన్ పథకం కింద విలా సాగర్ రైతు వేదికలో మంగళవారం రైతులకు అవగాహనతో పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని 125 మంది రైతులను ఒక్కొక్కరికి ఒక ఎకరం చొప్పున సహజ పద్ధతుల్లో సాగు చేయడానికి ఎంపిక చేశారు. ఈ క్రమంలో రైతుల పొలాల నుంచి మట్టి నమూనాలను సేకరించి పరీక్షలు నిర్వహించారు. పరీక్షల ఫలితాల ఆధారంగా భూసార పరీక్ష కార్డులు,అవసరమైన కిట్లను రైతులకు అందజేశారు. రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఈ పంపిణీ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రణీత, ఐ ఫౌండేషన్ జిల్లా కో - ఆర్డినేటర్ శ్రీకాంత్, విలా సాగర్ గ్రామ సర్పంచ్ ఏనుగుల కనుకయ్య, ఏఈఓలు రజిత,లక్ష్మణ్, రవళి పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ పంటల సాగు పరిశీలన కోసం

## 70 బస్సుల్లో రైతులను సిద్ధిపేట జిల్లాకు పంపుతాం



**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) సాంప్రదాయ పంటల కంటే ఆయిల్ ఫామ్ పంటతో నే రైతులకు అధిక లాభాలు ఉంటాయని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.మంగళవారం పాపన్నపేట మండలంలోని గాంధారి పల్లి గ్రామంలో రైతులు సాగు చేస్తున్న ఆయిల్ పామ్ పంటలను జిల్లా ఉద్యానవన శాఖ అధికారులతో పరిశీలించారు. రైతులతో ముచ్చటించారు. వాణిజ్య పంటలపై రైతులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన కలెక్టర్ ఆయిల్ పామ్ పంట సాగు విధానం, దిగుబడి పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పంట పెరుగుదలను పరిశీలించిన కలెక్టర్ రైతులు ఆధునిక సాగు పద్ధతులు పాటిస్తూ ఆయిల్ పామ్ పంటను సమర్థవంతంగా సాగు చేయాలని సూచించారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సాహం అందిస్తున్నందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అలాగే ఆయిల్ పామ్ సాగును మరింత విస్తరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సబ్సిడీల గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు కోసం 2,500 ఎకరాలు లక్ష్యం గా పెట్టుకున్నారని, ఇప్పటికే 2000 ఎకరాలు సాగు అయిందని తెలిపారు. ఆయిల్ ఫామ్ పంటల సాగు పరిశీలన కోసం ఈనెల 20,21,22 తేదీలలో సిద్ధిపేట జిల్లాలోని ఆయిల్ ఫామ్ పంటల సాగు పరిశీలంకోసం 70 బస్సులు ఏర్పాటు చేసి మెదక్ జిల్లా రైతులను పంపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో.. మెదక్ ఆర్డీవో రమాదేవి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్, వ్యవసాయ ఉద్యానవన శాఖ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య పరిరక్షణ ధ్యేయంగా

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని



**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం పాపన్నపేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య స్క్రీనింగ్ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. జిల్లా వైద్య స్క్రీనింగ్ శిబిరం - సమగ్ర నివేదిక గురించి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ. జిల్లాలో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజలకు వైద్య స్క్రీనింగ్ జిల్లాలోని అన్ని ౹ాౕజలు మరియు సబ్ సెంటర్లలో ఈ శిబిరాలు నిర్వహించబడినవని కలెక్టర్ వివరించారు. జిల్లాలోని 157 సబ్ సెంటర్లు మరియు 19 ౹ాౕజలలో స్క్రీనింగ్ కార్యక్రమం జరగగాఈ శిబిరాలలో మొత్తం 1307 మంది హైపర్‌టెన్షన్ (బీపీ పరీక్ష) ,డయాబెటిస్ (రాండమ్ బ్లడ్ షుగర్ పరీక్ష)క్యాన్సర్ స్క్రీనింగ్ (మౌఖిక మరియు స్తన క్యాన్సర్)హీమోగ్లోబిన్ పరీక్ష తదుపరి పరీక్షల కోసం 313రక్త నమూనాలు సేకరించబడిందన్నారు..ఈ రక్త నమూనాలను టి-హబ్ నమూనా రవాణా వ్యవస్థ ద్వారా టి-డయాగ్నస్టిక్స్ ప్రయోగశాలలకు పంపబడినవని వివరించారు.. అక్కడ నిర్వహించే పరీక్షల జదీూ (కంప్లీట్ బ్లడ్ పిక్చర్) ౖపాూ1జ(లిపిడ్ ప్రొఫైల్)ాఖీ (లివర్ ఫంక్షన్ టెస్టులు) =ఖీ (రెనల్ ఫంక్షన్ టెస్టులు)అవసరమైన ఇతర ప్రయోగశాల పరీక్షలుస్క్రీనింగ్ సమయంలో గుర్తించిన అనుమానాస్పద కేసులను తదుపరి పరీక్షలు మరియు చికిత్స కోసం తగిన ఆరోగ్య కేంద్రాలకు రిఫర్ చేయడం జరిగిందన్నారు ప్రజలకు మెరుగైన సమర్థవంతమైన ఆరోగ్య సేవలు అందించడమే లక్ష్యంగా వైద్య స్క్రీనింగ్ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. . ప్రజలు తమ ఆరోగ్యాన్ని క్రమం తప్పకుండా పరీక్షించుకోవడం చాలా ముఖ్యమని చెప్పారు. వైద్య స్క్రీనింగ్ శిబిరంద్వారా వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి వైద్య సలహాలు

# శంకరంపేట (ఆర్) పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా

## తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు,



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) మెదక్: మంగళవారం శంకరంపేట్ (ఆర్) పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు, ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో స్వాధీనం చేసుకున్న వాహనాలు, వివిధ కేసుల్లో ఉన్న వాహనాల వివరాలను పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.స్టేషన్ రికార్డులను పరిశీలిస్తూ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు జరగాలని, స్టేషన్‌కు వచ్చిన ప్రతి ఫిర్యాదును తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు ఆదేశించారు. అలాగే స్టేషన్ పరిధిలో ఉన్న కేడీలు, అనుమానితులు, రౌడీషీటర్లపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని, వారి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులను గుర్తింపు పరికరాల ద్వారా తనిఖీ చేయాలని ఆదేశించారు.ఆస్తి సంబంధిత నేరాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను హాట్‌స్పాట్లుగా గుర్తించి నిఘా కట్టుదిట్టం చేయాలని, ప్రజల సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటు చేపట్టాలని సూచించారు.

స్టేషన్ రికార్డులు ఎలాంటి పెండింగ్ లేకుండా నిర్వహించాలని, పెండింగ్ కేసులపై నిరంతర సమీక్ష చేసి, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. సైబర్ నేరాల నివారణకు పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా ప్రతిరోజూ వాహనాల తనిఖీలు నిర్వహించాలని, అనుమానాస్పద వాహనాలను వెంటనే అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు. బ్లూ కోల్ట్స్ సిబ్బంది కేటాయించిన ప్రతి పాయింట్‌ను కచ్చితంగా తనిఖీ చేయాలని, డయల్--100 కాల్స్‌కు తక్షణ స్పందన ఇవ్వాలని సూచించారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ రాష్ట్ర పోలీస్ శాఖ అందుబాటులోకి తీసుకువచ్చిన డిజిటల్ వ్యవస్థలను సమర్థవంతంగా ఉపయోగించి నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధించాలని సిబ్బందికి సూచించారు.

అనంతరం సిబ్బందితో మాట్లాడిన జిల్లా ఎస్పీ, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని, అప్పగించిన పనులను సమయానికి పూర్తి చేయాలని సూచించారు. విధి పరంగా లేదా వ్యక్తిగతంగా ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తనను సంప్రదించవచ్చని భరోసా ఇచ్చారు. ఈ తనిఖీల్లో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, రామాయంపేట్ సీఐ వెంకట రాజా గౌడ్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐ నారాయణ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# “హ్యాండ్లూమ్ ఎక్స్పో-2026”ను

## విజయవంతం చేయాలి

**పద్మశాలి ఉగాది పురస్కారాలు పోస్టర్ ఆవిష్కరణ**

**తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్**



నిజామాబాద్(ప్రశ్న న్యూస్)తెలంగాణ చేనేత ఐక్య వేదిక,పద్మశాలి వ్యాపార్ నెట్ వర్క్ తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం , సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ “హ్యాండ్లూమ్ ఎక్స్పో-2026”ను విజయవంతం చేయాలనీ కోరుతూ తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ సమావేశం ద్వారా తెలియజేశారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణ కేంద్రం బి.వి.ఆర్ హోటల్ లో జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు బిజ్జు దత్తాద్రి అధ్యక్షతన జరిగిన సమావేశం లో ముఖ్య అతిథిగా తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ పాల్గొన్నారు .మొదట ఈ నెల 21 మరియు 22 తేదీలలో హైదరాబాద్ లో పెద్ద ఎత్తున జరుపుతున్న“హ్యాండ్లూమ్ ఎక్స్పో-2026”పద్మశాలి ఉగాది పురస్కారాలుపోస్టర్ ను నాయకుల సమక్షం లో ఆవిష్కరించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ నెల 21, 22 తేదీలలో పెద్ద ఎత్తున హ్యాండ్లూమ్ టెక్స్ టైల్ ఎక్స్పో ను ఎల్బినగర్ మన్సూరాబాద్ లో ని కెబిఆర్ కన్వెన్షన్ హాల్ ప్రారంభించనున్నారని పద్మశాలి ప్రముఖులకు, ప్రజాప్రతినిధులకు , కళాకారులకు , ఆర్థిక, రాజకీయ , వ్యాపార , సామాజిక రంగాలకు చెందిన ప్రతిభావవంతులకు తెలుగు సంవత్సరాది యుగాది పురస్కారాలను అందిస్తున్నట్టు వారు తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే ఈ ఎక్స్పో లో చేనేత వస్త్ర ప్రదర్శనలతో పాటు విభిన్న రకాల అయిన ప్రదర్శనలు అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు , చిన్నారుల ఆటపాటలు నిర్వహించబడుతాయని తెలిపారు. అలాగే వివిధ వ్యాపారులు తమ తమ ఉత్పత్తులను ఇందులో ప్రదర్శన , విక్రయ కేంద్రాలు గా ( స్టాల్స్ ) గా ఏర్పాటు చేసుకోవడానికి సువిశాల ప్రాంగణంలో ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. నిజామాబాద్ జిల్లా నుండి పెద్ద ఎత్తున ఈ ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం సభకు సకుటుంబంగా తరలి రావాలనిపిలుపు ఇచ్చారు వివిధ చేనేత ఉత్పత్తుల ప్రదర్శన మరియు స్టాల్స్ ఏర్పాటు చేసుకొనుటకు కమిటీ వారిని సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ బైస సంగీత ,నిజామాబాద్ జిల్లా పద్మశాలి వసతి గృహ సంస్థఅధ్యక్షులు దీగొండ యాదగిరి , జిల్లా పద్మశాలి సంఘం కార్య అధ్యక్షులు పులగం హన్మాండ్లు , జిల్లా చేనేత ఐక్య వేదిక అధ్యక్షులు తన్నీరు శ్రీనివాస్ స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ గోనే లహరి రఘు నియోజక వర్గ పద్మశాలి సంఘం అధ్యక్షులు సునీల్ , యజ్ఞేష్ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బింగి ధర్మ వీర్ స్థానిక తర్ప సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ లో అనుమతి లేకుండా

## నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అడ్మిషన్స్

**డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్**

**నవీన్ నికోలస్ కి పిడిఎస్ యూ బృందం**



నిజామాబాద్(ప్రశ్న న్యూస్ నిజామాబాద్ జిల్లాలో నిజామాబాద్ రూరల్ మండల పరిధిలో ప్రభుత్వ అనుమతులు లేకుండా సీబీఎస్ఈపేరుతో నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో అడ్మిషన్స్ చేపడుతున్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలనీ హైదరాబాద్ లో డైరెక్టర్ పాఠశాల విద్యాశాఖ డా. నవీన్ నికోలస్ కి పి డి ఎస్ యూ బృందం వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా పి డి ఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా రూరల్ మండలం కేశాపూర్ గ్రామ రోడ్ లో సీబీఎస్ఈ బ్రాంచ్‌పేరుతో బిల్డింగ్ నిర్మాణం జరుగుతుందనీ,నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ సీబీఎస్ఈ క్యాంపస్ కి ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతి లేకుండా అడ్మిషన్స్ చేపడుతున్నారు, బిల్డింగ్ ఇంకా నిర్మాణ దశలో ఉంది స్టాఫ్ సెలెక్షన్స్ జరగలేదనీ ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోస పూరిత ప్రకటనలతో లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారు,కావున వెంటనే నారాయణ విద్యాసంస్థలపై చర్యలు చేపట్టాలి, విద్యార్థుల భవిష్యత్ ను కాపాడాలి.రాష్ట్ర వ్యాప్తంగా అనుమతులు లేని నారాయణ స్కూల్స్ ను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పి.మహేష్,పొడపంగి నాగరాజు, పి డి ఎస్ యూ రాష్ట్ర నాయకులు కె ఝాన్సీ, తీగల శ్యామ్, గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి ఆలయంలో ఆగమోక్తంగా

## కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



తిరుమల(ప్రశ్న న్యూస్) శ్రీవారి ఆలయంలో మార్చి 19వ తేదీన ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఆగమోక్తంగా జరిగింది.

ఈ సందర్భంగా ఆలయం వెలుపల టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు మీడియాతో మాట్లాడుతూ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు.టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి మాట్లాడుతూ సాధారణంగా ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు.

స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో కప్పి ఆలయ శుద్ధి నిర్వహించారని చెప్పారు.కాగా ఈ ఆగమ ప్రక్రియలో, నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర “పరిమళ” జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేశారు. ఆ తరువాత స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు.ఈ కార్యక్రమంలో పలువురు బోర్డు సభ్యులు, జేఈవో (విద్యఉవైద్యం) డాక్టర్ శరత్, సీవీఎస్వో మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ ప్రారంభానికి ముందే ఓ అండ్ ఎం

## పనులు: మంత్రి నిమ్మల రామానాయుడు

**మే 15 నాటికి నిర్వహణ మరమ్మత్తు పనులు**

**పూర్తి చేయాలని మంత్రి నిమ్మల ఆదేశం**



విజయవాడ (ప్రశ్న న్యూస్) వచ్చే ఖరీఫ్ ప్రారంభానికి ముందే అంటే మే 15వ తేదీ నాటికి ఓ అండ్ ఎం పనులు పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను మంత్రి ఆదేశించారు. రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు. మంగళవారం విజయవాడ క్యాంపు కార్యాలయంలో ఓ అండ్ ఎం పనుల పై ఇరిగేషన్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్ని వేల కోట్లు ఖర్చుపెట్టి ఇరిగేషన్ పనులు చేసినా, నిర్వహణ సరిగా లేకపోతే, అంటే ఓ అండ్ ఎం పనులు ఏటా చేయకపోతే బూడిదలో పోసిన పన్నీరు అవుతుందన్నారు.వందల,వేల కోట్లు పెట్టి ప్రాజెక్టులు నిర్మిస్తే, వైసిపి ప్రభుత్వం మెయింటెన్స్ కూడా లేకుండా గాలికొదిలేసిందని మంత్రి విమర్శించారు. గత ప్రభుత్వంలో కనీసం కాలువల్లో తట్ట మట్టి తీయకపోగా, షట్టర్లు,డోర్లు, గేట్లకు మరమ్మత్తులు చేయ లేదన్నారు. కనీసం గ్రీజు కూడా పెట్టలేదని చెప్పారు. గత పాలకులు చేసిన తప్పిదాలే మన పాలిట శాపాలయ్యాయని అన్నారు. వీటన్నింటినీ సరిచేసుకుంటూ, ఇరిగేషన్ రంగాన్ని గాడిలో పెడుతున్నామని ఆయన వివరించారు. ఎంత దారుణం అంటే గత వైసీపీ ప్రభుత్వం 5 ఏళ్లలో నిర్వహణ పనుల నిమిత్తం 200 కోట్లు కూడా ఖర్చు చేయకపోతే, కూటమి ప్రభుత్వం మొదటి రెండేళ్ళలోనే 878 కోట్లు మంజూరు చేసి ఖర్చు చేశామన్నారు . గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని 2026 ఖరీఫ్ ప్రారంభానికి ముందే నీటిపారుదల వ్యవస్థలను సాధారణ స్థితికి తీసుకురావాలన్నారు. అందుకుగాను ఓ అండ్ ఎం పనులు తక్షణమే చేపట్టి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. అంతేకాక అత్యవసర పనులన్నీ అత్యంత నాణ్యతతో చేయాలని సూచించారు.రైతుల అవసరాల కోసం చెరువుల్లో పూడిక తీసిన మట్టిని, క్యూబిక్ మీటర్ 1 రూపాయి కే, రైతులకు సరఫరా చేసేలా అనుమతులు కూడా ఇచ్చామని ఆయన అన్నారు.ఈ సమావేశం లో కడా కమిషనర్ ప్రశాంతి, ఇరిగేషన్ సలహాదారు వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సీఈలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ధ్వజారోహణంతో ప్రారంభమైన శ్రీ కోదండరాముని బ్రహ్మోత్సవాల వైభవం

## - రామ నామ స్మరణతో మార్మోగిన ఆలయం



తిరుపతి(ప్రశ్న న్యూస్) శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో మంగళవారం ఉదయం ధ్వజారోహణంతో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. భక్తుల రామ నామ స్మరణతో ఆలయం మార్మోగింది.కంకణబట్టార్ భరత్ కుమార్ దీక్షితులు ఆధ్వర్యంలో ఉదయం 8 నుండి 9 గంటల మధ్య మేషలగ్నంలో ధ్వజారోహణ ఘట్టాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇందులో గరుత్మంతుని చిత్రంతో కూడిన ధ్వజపటానికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకుల వేదమంత్రోచ్చారణలు, భక్తుల గోవిందనామస్మరణ, రామనామ జపముల మధ్య ధ్వజపటాన్ని ధ్వజస్తంభంపైకి అధిష్టింపచేశారు. సకల దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడంతోపాటు సమాజశ్రేయస్సుకు, వంశాభివృద్ధికి ధ్వజారోహణం దోహదపడుతుందని అర్చకులు తెలిపారు.అంతకుముందు ఉదయం 6.30 నుండి 8 గంటల వరకు శ్రీ సీతాలక్ష్మణ సమేత శ్రీకోదండరామస్వామివారు, ధ్వజపటము, చక్రతాళ్వారులకు తిరువీధి ఉత్సవం నిర్వహించారు. అనంతరం ఉదయం 9 నుండి 9.30 గంటల వరకు ఆస్థానం నిర్వహించారు. అనంతరం ఉదయం 11 నుండి 12.45 గంటల వరకు శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండరామస్వామి ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంలతో అభిషేకం చేశారు.కాగా, రాత్రి 7 నుండి 8.30 గంటల వరకు పెద్దశేష వాహన సేవ జరుగనుంది.ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, డెప్యూటీ ఈవో నాగరత్న, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సురేష్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కాశీబుగ్గ జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే గౌతు శిరీష ఆకస్మిక తనిఖీ



కాశీబుగ్గ(ప్రశ్న న్యూస్ ) స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని సౌకర్యాలను, విద్యాబోధనను పరిశీలించిన ఆమె, అనంతరం విద్యార్థులతో కలిసి కాసేపు ముచ్చటించారు.విద్యార్థులతో కలిసి భోజనంమధ్యాహ్న భోజన సమయంలో పాఠశాలకు వెళ్లిన ఎమ్మెల్యే, విద్యార్థులతో పాటే కింద కూర్చుని 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని' స్వయంగా రుచి చూశారు. ఆహారం నాణ్యతగా ఉందని, రుచిపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు.పౌష్టికాహారంపై ఆరాకూటమి ప్రభుత్వం పాఠశాల విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం మెనూ ప్రకారం సక్రమంగా అందుతుందో లేదో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.నాణ్యత: భోజన నాణ్యతలో ఎక్కడా రాజీ పడకూడదని నిర్వాహకులను ఆదేశించారు. విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక కూటమి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# మార్చి 19న శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ఉగాది వేడుకలు

## పుష్ప పల్లకిలో అమ్మవారి కటాక్షం

తిరుచానూరు (ప్రశ్న న్యూస్) సిరులతల్లి తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో మార్చి 19వ తేదీన ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా ఉదయం 10 గంటలకు కల్యాణోత్సవం, మధ్యాహ్నం 3 నుండి 4 గంటల వరకు శ్రీకృష్ణస్వామి ముఖ మండపంలో అమ్మవారి ఉత్సవర్లకు అభిషేకం నిర్వహిస్తారు.సాయంత్రం 6 నుండి రాత్రి 7.30 గంటల వరకు పుష్ప పల్లకిలో అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులను కటాక్షించనున్నారు. రాత్రి 8 నుండి 8.30 గంటల వరకు పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా విఐపి బ్రేక్ దర్శనం, కుంకుమార్చన, ఊంజల్ సేవను టీటీడీ రద్దు చేసింది.



# రూ.10 కోట్లతో అల్లూరి సీతారామరాజు పార్క్ ప్రారంభించిన మంత్రి నారాయణ, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా

## గాజువాక కాలుష్యం పై పల్లా ఉక్కుపాదం

## డంపింగ్ యార్డ్ రహిత గాజువాక దిశగా అడుగులు

## టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



విశాఖపట్నం(ప్రశ్న న్యూస్) గాజువాకలో మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ పర్యటన సందర్భంగా, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుతో కలిసి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 76వ వార్డు ఏపీ హౌసింగ్ బోర్డు కాలనీలో రూ.10 కోట్లతో నిర్మించిన అల్లూరి సీతారామరాజు పార్కును ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడిన పల్లా శ్రీనివాసరావు, గాజువాకలో కాలుష్య సమస్యను పూర్తిగా నిర్మూలించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని స్పష్టం చేశారు. గాజువాకను పూర్తిగా డంపింగ్ యార్డ్ రహిత ప్రాంతంగా మార్చి 'పొల్యూషన్ ఫ్రీ గాజువాక'గా తీర్చిదిద్దడమే లక్ష్యమని వెల్లడించారు. మంత్రి పి. నారాయణ పనితీరును పల్లా ప్రశంసించారు.ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు, పక్కా డ్రైనేజీ వ్యవస్థలు, వీధి దీపాలు, మెరుగైన రహదారులు కల్పించడమే కూటమి ప్రభుత్వ సంకల్పమని పల్లా తెలిపారు. విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టుపై కూడా కేంద్రంతో చర్చలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# బీఆర్ నాయుడు కుటుంబంపై వైసీపీ రౌడీ మూకల దాడి ఉన్మాద చర్యే

**ప్రజల ప్రాణాలు కాపాడే 108 అంబులెన్స్ లను వైసీపీ నాయకులు అడ్డుకోవడం సిగ్గుమాలిన చర్య**

**తిరుపతిలో వైసీపీ ధర్నాలతో పదో తరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు**

**తిరుపతిలో జరిగిన ఉన్మాదాలకు జగన్మోహన్ రెడ్డి బాధ్యత వహించాలి:శాప్ చైర్మన్ రవి నాయుడు**




మంగళగిరి (ప్రశ్న న్యూస్) టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు కుటుంబంపై వైసీపీ రౌడీ మూక దాడి చేయడం సిగ్గుమాలిన చర్య అని శాప్ చైర్మన్ రవి నాయుడు ధ్వజమెత్తారు.
నేడు టీడీపీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో మాట్లాడిన ఆయన దాడిని తీవ్రంగా ఖండించారు. ఇందులో ప్రమేయం ఉన్న వాళ్లను వెంటనే అరెస్టు చేయాలని డీజీపీకి విన్నవించారు. తిరుపతిలో సోమవారం పక్క పథకం ప్రకారమే బీఆర్ నాయుడు కుటుంబంపై వైసీపీ రౌడీ మూకలు దాడి చేశారని మండిపడ్డారు. వైసీపీ నాయకులు రౌడీలను పోగు చేసి వారికి బిర్యాని, మందు పంచిపెట్టి దాడికి ఉసిగొల్పారని ఆరోపించారు. రాళ్లు, కర్రలతో వారు బీఆర్ నాయుడు కుటుంబంపై విరుచుకుపడ్డారని పేర్కొన్నారు. ఈ ఘటనలో బీఆర్ నాయుడు కుటుంబ సభ్యులు చాలా భయాందోళనకు గురయ్యారని పేర్కొన్నారు. పోలీసులు చాకచక్యంతో వ్యవహరించి వారిని రక్షించారని తెలిపారు. వైసీపీ నాయకులే పథకం ప్రకారం ఈ దాడి చేయించారని విమర్శించారు. ఈ ఘటనతో వైసీపీ నాయకులు మరోసారి సంస్కార హీనులని రుజువైందని దుయ్యబట్టారు.

### అంబులెన్స్ ఆపి ధర్నా చేయడం సిగ్గుమాలిన చర్య.

ప్రజల ప్రాణాలు కాపాడుతున్న 108 అంబులెన్స్ లను ఆపి వైసీపీ నాయకులు ధర్నాలు చేయడం సిగ్గుమాలిన చర్య అని రవి నాయుడు దుయ్యబట్టారు. నిన్న వైసీపీ ధర్నాలో అంబులెన్స్ సుమారు అర్ధ గంట వరకు అంబులెన్స్ వెళ్లకుండా ఆపి ఉన్మాద చర్యలకు పాల్పడ్డారని మండిపడ్డారు. అంబులెన్స్ లో ఉన్న ఆ ప్రాణానికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. నాడు జగన్ ప్రభుత్వంలో 108 వ్యవస్థను పూర్తిగా నాశనం చేశారని విమర్శించారు. నేడు ప్రజలు వద్దకు సకాలంలో అంబులెన్స్ లు వెళ్లి వారి ప్రాణాలను కాపాడుతుంటే వైసీపీ నాయకులు మాత్రం రాక్షసుల మాదిరి అడ్డుపడుతున్నారని ధ్వజమెత్తారు.

### ధర్నాతో పదో తరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు..

ప్రశాంతంగా ఉన్న తిరుపతిలో వైసీపీ నాయకులు పథకం ప్రకారం అలజడిలు సృష్టిస్తున్నారని రవి నాయుడు విమర్శించారు. "ఇది పరీక్షల సమయం. విద్యార్థులు వేయి కళ్లతో పదో తరగతి విద్యార్థులు వారి మొదటి పబ్లిక్ పరీక్షలు రాయడానికి వెళ్తున్నారు. వారి తల్లిదండ్రులు ఎంతో శ్రమించి పిల్లలను విజయ తీరాలు వైపు తీసుకెళ్లాలని వేయి ఆశలతో ఎగ్జామ్ సెంటర్స్ దగ్గరకు తీసుకెళ్లిన సమయం. వైసీపీ ఉన్మాదులు మాత్రం వారిని వెళ్లకుండా అడుగడుగునా అడ్డుకున్నారు. సమయానికి ఎగ్జామ్ సెంటర్స్ కు వెళ్లకుండా విద్యార్థులు ఇబ్బంది పడ్డారు. కనీసం ఇంగిత జ్ఞానం లేకుండా వైసీపీ రౌడీ మూకలు ప్రవర్తించారు. నేడు కూటమి ప్రభుత్వం పదో తరగతి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా పదో పరీక్షలు ఎంతో ప్రశాంతంగా నిర్వహిస్తున్నాం.

### బీఆర్ నాయుడుపై దాడిని ఖండిస్తున్నాం..

"పవిత్ర తిరుమల తిరుపతి దేవస్థానానికి చైర్మన్ గా ఉన్న బీఆర్ నాయుడుపై వైసీపీ గుండాలు పథకం ప్రకారం దాడి చేశారు. వైసీపీ నాయకులు రౌడీలకు మందు, బిర్యాని ఇచ్చి పోగు చేశారు. ఉదయానికే రౌడీలు వచ్చి బీఆర్ నాయుడు కుటుంబంపై దాడికి పాల్పడ్డారు. దాడిలో ఆ కుటుంబ సభ్యులు భయాందోళనకు గురయ్యారు. పోలీసులు లేకుంటే వారిని హత్య చేయడానికి కూడా వారు వెనకాడరు. పథకం ప్రకారమే ఈ దాడి జరిగింది. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇందులో ప్రమేయం ఉన్న వాళ్లను వెంటనే అరెస్టు చేయాలి. దాడిని తెర వెనుక నుంచి నడిపించిన వాళ్ల పేర్లను పోలీసులు వెల్లడించాలి.

### తిరుమల పవిత్రపై కరుణాకర్ రెడ్డి దాడి.

కోట్లాది హిందువుల ఆరాధ్య దైవం వెంకటేశ్వర స్వామి. కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవారిపై వైసీపీ నాయకులు ప్రతీ రోజు పథకం ప్రకారం దాడి చేస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి డైరెక్షన్ లో తాడేపల్లి ప్యాలస్ స్క్రిప్ట్ ప్రకారమే ఇదంతా జరుగుతుంది. భక్తులను మనోభావాలకు గురి చేస్తూ అలజడిలు సృష్టిస్తున్నారు. తిరుమలకు వెళ్లే భక్తులను అడ్డుకుని శాంతి విఘాతాలు సృష్టించాలని వైసీపీ చూస్తుంది. ఇందులో భూమన కరుణాకర్ రెడ్డి ప్రథమ పాత్ర పోషిస్తున్నాడు. రోజుకో డ్రామా పేరుతో అశాంతిని రేకిస్తున్నారు. 365 రోజులు ప్రెస్ మీట్ పెట్టి మరి శ్రీవారి ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తున్నాడు. భూమన మనుష్యులే తిరుమలలో మందు, బిర్యానీలు పెట్టి అసత్య ప్రచారాలు చేస్తారు. గోశాలలో గోవులు చనిపోయాయని, పాత విగ్రహాల దగ్గర అనేక డ్రామాలు ఆడుతూ భూమన నిరంతరం తిరుమల పవిత్రపై దాడి చేస్తున్నాడు.
నాడు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కానుకలు నుంచి బంగారం వరకు అన్ని దోచుకున్నారు. హుండీ నుంచి నెయ్యి వరకు తిరుమలను ఆర్థిక వనరులుగా మార్చుకున్నారు. నేడు అసత్య ప్రచారాలతో హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు. మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎప్పుడు తిరుమలల్లో ఎప్పుడు ధర్నాలు చేయలేదు. భక్తులను ఏనాడు ఇబ్బందులకు గురి చేయలేదు. రాష్ట్ర ప్రజలు వైసీపీ చేస్తున్న ఉన్మాద చర్యలను గమనిస్తున్నారు. ఇప్పటికే 11 సీట్లు ఇచ్చి ఇంట్లో కూర్చొబెట్టారు. ఇప్పుడు వైసీపీ చేస్తున్న దుర్మార్గమైన చర్యలకు వచ్చే ఎన్నికల్లో ఆ సీట్లు కూడా ఇవ్వకుండా తగిన బుద్ధి చెప్పడం ఖాయం అని వ్యాఖ్యానించారు.

# వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వపరంగా హామీ

**త్వరలో కొన్ని డిమాండ్లు పరిష్కారం**

**చలో విజయవాడ భారీగా విజయవంతం**

**జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల**






విశాఖపట్నం (ప్రశ్న న్యూస్) రాష్ట్రవ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ పరంగా కొంతమేర హామీ లభించినట్లు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి (ఎన్ఏజే) విశాఖ జిల్లా అధ్యక్షులు పి నారాయణ లు తెలిపారు మంగళవారం డాబా గార్డెన్స్ వైజాగ్ జర్నలిస్టుల ఫోరం ప్రెస్ క్లబ్ లో ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ..ఏపీ బ్రాడ్ కాస్ట్ అసోసియేషన్.. స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ లు ఏర్పాటు చేసిన పాత్రికేయులు సమావేశంలో వీరు మాట్లాడారు. మార్చి 4 న ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన చలో విజయవాడ కార్యక్రమం పూర్తిస్థాయిలో విజయవంతం అయిందన్నారు.. రాష్ట్రవిభజన తర్వాత జర్నలిస్టులు అంత పెద్ద మొత్తంలో తరలి రావడం ఇదే తొలిసారి అన్నారు..ఈ సందర్భంగా తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏర్పాటుచేసిన చేసిన సభలో వేలాది మంది జర్నలిస్టులు సమక్షంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథికి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సుమారు 13 అంశాలను పూర్తిస్థాయిలో తమ రాష్ట్ర నేతలు వివరించడం జరిగిందన్నారు. దాని ఫలితం వల్లే కొన్ని డిమాండ్లు త్వరలో పరిష్కారం కానున్నట్లు వీరు చెప్పారు.. ఆరోజు సభలో మంత్రి పార్థసారథి ఒక్కొక్క అంశాన్ని తానే స్వయంగా నమోదు చేసుకున్నారని అందులో కొన్ని డిమాండ్లకు సంబంధించి ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు మంత్రి చెప్పారన్నారు.. ప్రధానంగా జర్నలిస్టుల సొంత ఇంటి కల ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో త్వరలో సాకారం అయ్యే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. గత రెండు ప్రభుత్వాలు హయాంలో జర్నలిస్టులు నానా ప్రయాసలు పడి దరఖాస్తులు చేసినప్పటికీ తగిన పరిష్కారం లభించలేదన్నారు. ఈసారి కూటమి ప్రభుత్వ హయాంలో తప్పకుండా జర్నలిస్టుల సొంత ఇంటి కల నెరవేరే అవకాశం ఉందన్నారు. ఇక పెన్షన్ విధానానికి సంబంధించి అధ్యయనం జరుగుతున్నదనిచెప్పడం జరిగిందన్నారు. అలాగే ప్రమాద బీమా పాలసీ పునరుద్ధరణ.. జర్నలిస్టుల వృద్ధాశ్రమం వివిధ కమిటీల్లో జర్నలిస్టు సంఘాలకు .. ప్రాతినిథ్యం కల్పించడం జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులకు. విద్య వైద్యం కార్పొరేట్ సంస్థల నుంచి ఉచితంగా అవకాశంకల్పించాలని కార్మిక భీమా పాలసీ కు సంబంధించి సంబంధిత మంత్రి వాసంశెట్టి సుభాష్ కు తెలియజేశామన్నారు.ప్రభుత్వ పరంగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్న కార్పొరేట్ సంస్థలకు భారీగా రాయితీలు కల్పిస్తున్నందున జర్నలిస్టులకు సామాజిక బాధ్యతగా ఆయా సంస్థలు విద్య.. వైద్య.. కార్మిక భీమా సదుపాయాలు కల్పించడంకష్టతరం కాదన్నారు.. సుమారు 13 డిమాండ్లు మంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు.. ఇందులో కొన్ని డిమాండ్లు తక్షణమే పరిష్కరించ వచ్చునని కూడా చెప్పామన్నారు. అయితే ఇప్పటికే మంత్రి పార్థసారథి ఆయా డిమాండ్లను మంత్రివర్గ సమావేశంలో ప్రస్తావించినట్లు తమకు సమాచారం ఉందన్నారు.అలాగే మంత్రి పరంగా కూడా కొన్ని చిన్న చిన్న డిమాండ్లు పరిష్కరిస్తామని తగిన హామీ ఇచ్చారన్నారు.అన్ని డిమాండ్లు ఒకేసారి కాకపోయినప్పటికీ చిన్న చిన్న డిమాండ్లు పరిష్కరించ వచ్చుననితాము చెప్పామన్నారు. జర్నలిస్టుల పట్ల కూటమి ప్రభుత్వం సానుకూలంగా ఉందని త్వరలోనే కొన్ని సమస్యలు పరిష్కరిస్తామని చెప్పినట్లు వీరు వివరించారు..చలో విజయవాడ ,ఉగాది సంబరాలు విజయవంతం చేసిన జర్నలిస్టులు అందరికీ ఫెడరేషన్ నేతలు కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ సమావేశంలో ఏపీ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ విశాఖ జిల్లా కార్యదర్శి జి శ్రీనివాసరావు ఆర్గనైజింగ్ సెక్రటరీ డి రవికుమార్.. ఉపాధ్యక్షులు రామకృష్ణ ..నగేష్ బాబు. బ్రాడ్ కాస్ట్ విశాఖ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇరోతి ఈశ్వరరావు కింతాడ మదన్.. స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ విశాఖ అధ్యక్షులు జగన్మోహన్ ఇన్చార్జ్ కార్యదర్శి బొబ్బర ప్రసాద్.. సంఘాల నేతలు శేషు రాజశేఖర్ జీవన్ తో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

# టీటీడీ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

## – టిటిడి జేఈవో డా. ఎ. శరత్

తిరుపతి (ప్రశ్న న్యూస్)టీటీడీ విద్యాసంస్థల్లో వచ్చే ఏడాది నుండి మరింత నాణ్యమైన విద్య అందించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని టిటిడి జేఈవో (వైద్యం, విద్య) డా. ఎ. శరత్ సూచించారు. మంగళవారం ఎస్వీ ఆర్ట్స్ కళాశాల సమావేశ మందిరంలో డీఈవో వెంకట సునీలు, టిటిడి కళాశాలలు, పాఠశాలల ప్రిన్సిపాల్స్, హెడ్ మాస్టర్లతో సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర మార్గదర్శకత్వంలో విద్యాసంస్థల్లో పలు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు జ్ఞానం, నైపుణ్యాలు, విలువలను పెంపొందించి మంచి పౌరులుగా తీర్చిదిద్దేలా ఉపాధ్యాయులు కలిసి పని చేయాలని తెలిపారు.
విద్యార్థుల చదువులో మెరుగైన ఫలితాలు సాధించేందుకు పర్యవేక్షణ, మార్గదర్శకత్వం, ప్రత్యేక శ్రద్ధ అవసరమని సూచించారు. విద్యార్థులను వారి ప్రతిభ ఆధారంగా గ్రూపులుగా విభజించి, ప్రతి గ్రూపులో అన్ని రకాల విద్యార్థులు ఉండేలా చూసి, మంచి ప్రతిభ కలిగిన వారు ఇతరులకు సహాయం చేసే విధంగా ఏర్పాటు చేయాలన్నారు.

### డోలు విద్యార్థిని అభినందించిన జేఈవో

ఎస్వీ మ్యూజిక్ కాలేజీకి చెందిన కె. ప్రదీప్ జాతీయ స్థాయి డోలు వాయిద్య పోటీల్లో ప్రథమ బహుమతి సాధించినందుకు జేఈవో అభినందించారు. చెన్నైలోని సత్యభామ విశ్వవిద్యాలయంలో జరిగిన ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా 150 విశ్వవిద్యాలయాల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రదీప్‌కు డోలు వాయిద్యంలో శిక్షణను హెచ్ఓడీ వైఎల్. శ్రీనివాస్ అందించారు.
ఈ కార్యక్రమంలో ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ రెడ్డి, ఎస్జీఎస్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎస్వీడబ్ల్యూ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణమ్మ, ఎస్వీడబ్ల్యూ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ భువనేశ్వరి, ఎస్వీడబ్ల్యూ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతమ్మ, ఎస్వీ మ్యూజిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఉమ ముద్దుల తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ కమ్యూనిటీ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు



**ధర్పల్లి (ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల ఎంపీడీవో లక్ష్మారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం అర్హతలు ఉన్న ప్రతి ఎస్సీ లకు ఉపాధి మార్గాలు చూపించబడును, రాష్ట్ర ప్రభుత్వం 2026- 27 సంవత్సరాల గాను ఎస్సీ కార్పొరేషన్ నుంచి నిధులు మంజూరు. అవుతున్నాయి ఎలక్ట్రానిక్ వెహికల్ టూవీలర్ గాని త్రీ వీలర్ గాని ఇప్పించబడును వ్యవసాయ సోలార్ మోటర్ పంపుసెట్ ఇప్పించబడుతుంది. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికి అంటే రేషన్ కార్డు లో ఒకరికి మాత్రమే ఈ లోన్ ఇప్పించబడుతుంది. వీటికి అప్లై చేసుకోవడానికి కులం సర్టిఫికెట్, ఆదాయ ధృవపత్రం సమర్పించాలి ఆన్లైన్లో అప్లై చేసుకోవడానికి ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, ఫుడ్ సెక్యూరిటీ, కుల ధ్రువీకరణ పత్రం,ఆదాయ ధ్రువీకరణ పత్రం ,శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ ఇవి ద్విచక్ర, త్రీ చక్ర వాహనా కోసం అప్లై చేసుకోవాలి సోలార్ వ్యవసాయ పంప్ సెట్ కొరకు పట్టాదారు పాస్ పుస్తకం కనీసం రెండు ఎకరాలు ఉండాలి గత ఐదు సంవత్సరాల లోపు ఎస్సీ కార్పొరేషన్ నుంచి లబ్ధి పొందని వారికి ఈ పథకం వర్తిస్తుంది. ఈ పథకం ఎస్సీలకు మాత్రమే వర్తిస్తుంది ముఖ్యంగా బ్యాంకు అంగీకారం ఉండాలి అలా ఉన్నవారు ఈ నేల 17 తేదీ నుండి 24వ తేదీ లోపు అప్లై చేసుకోవాలి వాటి దరఖాస్తులను జిల్లా ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం మొదటి అంతస్తు 102 నంబర్ లొ సమర్పించాలి మిగతా సమాచారం కొరకు ధర్పల్లి మండల అభివృద్ధి కార్యాలయంలో సంప్రదించండి, మీ సేవ సెంటర్లలో కూడా తెలుసుకోవచ్చు అని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.

### మెట్‌పల్లి బార్ అసోసియేషన్

## ఎన్నికలకు సన్నాహాలు

- మహిళా రిజర్వేషన్ తో బార్ ఎన్నికలు
- బార్ అసోసియేషన్ అధ్యక్షులు: కంతి మోహన్ రెడ్డి



**మెట్ పల్లి (ప్రశ్న న్యూస్)** జగిత్యాల జిల్లా,మెట్‌పల్లి బార్ అసోసియేషన్ 2026-27 సంవత్సరానికి గాను త్వరలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ బార్ కౌన్సిల్ ఆదేశాల మేరకు ఎన్నికల నిర్వహణపై మంగళవారం అత్యవసర ఎగ్జిక్యూటివ్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణ కోసం సీనియర్ న్యాయవాదులు జిల్లా వెంకటేశ్వర్లు, ఏలేటి శ్రీనివాస్ రెడ్డి, పుప్పాల భాను మూర్తిలను ఎన్నికల అధికారులుగా నియమించినట్లు వెల్లడించారు. సుప్రీం కోర్టు మార్గదర్శకాల ప్రకారం మహిళలకు రిజర్వేషన్ కల్పించినట్లు తెలిపారు. ఎన్నికల అధికారులు బార్ కౌన్సిల్ నిబంధనలకు అనుగుణంగా ఎన్నికలు నిర్వహించాలని సూచిస్తూ, నియామక పత్రాలు, ఓటరు జాబితా అందజేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, సంయుక్త కార్యదర్శి గజేల్లి రాందాస్, కోశాధికారి పడిగేల శ్రీనివాస్, గ్రంథాలయ కార్యదర్శి పులి నర్సయ్య, మహిళా ప్రతినిధి ఆకుల మానసతో పాటు సభ్యులు అలాల సత్యనారాయణ, కట్టా నర్సాగౌడ్, ఓగులపు శేఖర్, గజ భీంకర్ వెంకటేష్, మన్నె గంగాధర్, గురిజెలా గోపి పాల్గొన్నారు.

### పాడి పరిశ్రమ - సహజ వ్యవసాయంపై

## రైతులకు అవగాహన

- మండల పశు వైద్యాధికారి డాక్టర్ సతీష్, మండల వ్యవసాయ అధికారి ప్రణీత ఆధ్వర్యంలో రైతులకు అవగాహన శిబిరం



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్ )** రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో 30 మంది రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాడి పశువుల పెంపకం, పాల ఉత్పత్తి పెంపు కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సహజ వ్యవసాయం ప్రాముఖ్యత, ఆయిల్ పామ్ సాగు ప్రోత్సాహం, యూరియా వినియోగాన్ని తగ్గించి సమతుల్య ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బోయినిపల్లి గ్రామ సర్పంచ్ నల్ల మోహన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్, సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్, మండల పశుసంవర్ధక అధికారి డా. సతీష్,మండల వ్యవసాయ అధికారి ప్రణీత, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెటర్నరీ అధికారి డా. సతీష్ పశువుల మెరుగైన జాతులు, పశుగ్రాసం పెంపకం, పాల ఉత్పత్తి పెంపు పద్ధతులు, వ్యాధులు, వాటి నియంత్రణపై వివరించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి ప్రణీత రైతులకు వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు అవలంబించడం ద్వారా ఖర్చులు తగ్గించుకోవడం, అధిక దిగుబడులు సాధించడం, అలాగే జిప్సం, ట్రైకోడర్మా, ఫాస్ఫరస్ కరిగించే ఎరువు, కూరగాయల విత్తనాలు, ఆయిల్ పామ్ సాగుపై రాయితీల వివరాలను వివరంగా తెలియజేశారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని , సహజ వ్యవసాయం,ఆయిల్ పామ్ సాగు ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపర్చుకోవాలని అధికారులు సూచించారు.

## బిసి హాస్టల్ స్థలాన్ని కబ్జాల నుంచి కాపాడాలి





**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** గోపినగర్‌లోని శేరిలింగంపల్లి మండల బిసి బాలుర వసతి గృహం స్థలాన్ని కబ్జాల నుంచి రక్షించాలని గోపినగర్, బాపునగర్, నెహ్రూనగర్ సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్, శేరిలింగంపల్లి మండల తహసిల్దార్ మహిపాల్ రెడ్డి, జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే, రంగారెడ్డి జిల్లా బిసి డెవలప్మెంట్ అధికారి కేశురాం, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్‌లకు వినతి పత్రాలు అందజేశారు. వసతి గృహం ఏర్పడి దశాబ్దాలు గడుస్తున్నప్పటికీ ప్రహరి గోడ నిర్మాణం చేపట్టకపోవడం పట్ల సంఘం ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. రక్షణ లేకపోవడంతో స్థలం క్రమంగా కబ్జాలకు గురవుతోందని పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి వసతి గృహం స్థలాన్ని పరిరక్షించే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం సమర్పణ కార్యక్రమంలో గోపినగర్, బాపునగర్, నెహ్రూనగర్ బస్తీల వాసులు పాల్గొన్నారు.

# అలియాబాద్ ఏఈ ఆఫీసులో 'తాళం' దర్శనం

- గంటల తరబడి వేచి చూసినా దక్కని దర్శనం
- ఫోన్ చేసినా స్పందించని విద్యుత్ శాఖ ఏఈ
- అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా ఫలితం లేకపోవడంతో విసుగు చెందిన బాధితులు
- పనివేళల్లో అందుబాటులో లేని అధికారిపై చర్యలు తీసుకోవాలని కోరిన ప్రజలు



**శామీర్ పేట్( ప్రశ్న న్యూస్ )** సామాన్యుల సమస్యలు తీర్చాల్సిన ప్రభుత్వ కార్యాలయాలు అధికారుల నిర్లక్ష్యానికి నిలయాలుగా మారుతున్నాయి. అలియాబాద్ సెక్షన్ ఏఈ తీరు ఇప్పుడు స్థానికుల్లో తీవ్ర అసహనాన్ని రేకెత్తిస్తోంది. సమస్యలు చెప్పుకుందామని ఆఫీసుకు వెళ్తే.. అధికారి సీటులో ఉండకపోగా, ఫోన్ చేసినా స్పందించకపోవడంపై బాధితులు మండిపడుతున్నారు.

### గంటల కొద్దీ నిరీక్షణ.. తాళం వేసిన గది..

తమ సమస్యను విన్నవించుకోవడానికి బాధితులు అలియాబాద్ విద్యుత్ శాఖ ఏఈ కార్యాలయానికి వెళ్లారు. అయితే, అక్కడ ఏఈ అందుబాటులో లేరు. సుమారు గంటకు పైగా కార్యాలయం వద్దే వేచి ఉన్నప్పటికీ అధికారి జాడ లేదు. గతంలో కూడా పలుమార్లు కార్యాలయానికి వెళ్లినప్పుడు ఏఈ గదికి తాళం వేసి ఉండటం గమనించామని, ఇది అక్కడ పరిపాటిగా మారిందని బాధితులు ఆరోపిస్తున్నారు.

### ఫోన్ చేసినా నో రెస్పాన్స్..

కార్యాలయంలో లేకపోవడంతో కనీసం ఫోన్ ద్వారా అయినా సంప్రదించే ప్రయత్నం చేయగా, సదరు అధికారి ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం గమనార్హం. గతంలో కూడా ఫోన్ ద్వారా సమస్యలు వివరించినా, ఇప్పటివరకు ఎలాంటి పరిష్కారం లభించలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా ఫలితం లేకపోవడంతో విసుగు చెందిన బాధితులు.. చివరకు తమ వినతిపత్రాన్ని ఏఈ ఖాళీ కుర్చీ వద్దే ఉంచి వెనుదిరిగారు

### ఉన్నతాధికారులు స్పందించాలి..

ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనివేళల్లో అందుబాటులో ఉండాల్సిన అధికారులు, ఇలా ఇష్టారాజ్యంగా వ్యవహరించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలు సమస్యలతో సతమతమవుతుంటే, అధికారులు మాత్రం ఆఫీసులకు రాకుండా, ఫోన్లు ఎత్తకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. మా వినతిపత్రాన్ని కుర్చీలో పెట్టి వచ్చాం, ఇప్పుడైనా స్పందిస్తారా.?" అని బాధితులు ప్రశ్నిస్తున్నారు. అలియాబాద్ విద్యుత్ శాఖ ఏఈ వైఖరిపై ఉన్నతాధికారులు దృష్టి సారించి, తమ సమస్యకు తక్షణమే పరిష్కారం చూపాలని బాధితులు వినయపూర్వకంగా కోరుతున్నారు.

# రైతులకు నూతన సాగుపై అవగాహన

- పూడూర్ వార్డు కార్యాలయంలో 'ఆత్మ' శిక్షణ కార్యక్రమం
- రైతు భరోసా, నూతన వంగడాలు - ఆధునిక సాగు, ఉద్యాన శాఖ పథకాలు, రాయితీలపై రైతులకు అవగాహన

**మేడ్చల్( ప్రశ్న న్యూస్ )** వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన మార్పులను అందిపుచ్చుకుని, రైతులు అధిక లాభాలు గడించాలనే లక్ష్యంతో మంగళవారం పూడూర్ వార్డు కార్యాలయంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎస్. మాధవ రెడ్డి, వ్యవసాయ మరియు ఉద్యాన శాఖ అధికారులు తేజస్విణి, ఎం.సుమిత, సాగరిక తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు అడిగిన పలు సందేహాలను అధికారులు నివృత్తి చేయడంతో పాటు రైతులకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు.

### రైతు భరోసా దరఖాస్తులపై సూచనలు :

కొత్తగా పట్టాదార్ పాసుపుస్తకాలు పొందిన రైతులు 'రైతు భరోసా' పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. అర్హులైన ప్రతి రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, అవసరమైన పత్రాలతో దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాలని వివరించారు.

### నూతన వంగడాలు - ఆధునిక సాగు :

సాంప్రదాయ పంటల కంటే నూతన వంగడాల సాగు ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించవచ్చని వ్యవసాయ అధికారులు తెలిపారు. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా కొత్త రకం విత్తనాల ఎంపికపై రైతులకు అవగాహన కల్పించారు. సాగులో ఆధునిక పద్ధతులను పాటించడం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు.


### ఉద్యాన శాఖ పథకాలు - రాయితీలు :

ఉద్యానవన శాఖలో అందుబాటులో ఉన్న వివిధ పథకాల గురించి హార్టికల్చర్ అధికారులు కూరగాయల విత్తనాలపై ఉన్న రాయితీలు, డ్రిప్ ఇరిగేషన్ (బిందు సేద్యం), మల్చింగ్ విధానంపై, పండ్ల తోటల సాగు మరియు తీగ జాతి కూరగాయల సాగుకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# అక్రమ నిర్మాణంపై అక్రమ అంతస్తు

- మల్కాజ్‌గిరి టౌన్ ప్లానింగ్‌లో అవినీతి అడ్డుకట్ట లేకుండా దూసుకుపోతుందా.?
- పత్రికలో కథనాలు వచ్చిన పట్టించుకోని ఉన్నత అధికారులు





**మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ నగర పరిధిలో అక్రమ నిర్మాణాలు కొత్త విషయం కాదు. కానీ తాజాగా జిహెచ్ఎంసి పరిధిలోని మల్కాజ్‌గిరి సర్కిల్‌లో జరుగుతున్న అక్రమ నిర్మాణాల వ్యవహారాలలో ప్రజలకు తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తిస్తున్నాయి. ఇప్పటికే అక్రమంగా నిర్మించిన భవనాలపై మరిన్ని అంతస్తులు నిర్మించడమే కాకుండా, అధికారుల కళ్లముందే నిబంధనలను బహిరంగంగా ఉల్లంఘిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానికులు చెబుతున్న వివరాల ప్రకారం మల్కాజిగిరి రహదారిపై సాయిరాం థియేటర్ ముందు అక్రమ సెల్లార్ అక్రమ నిర్మాణం చేశారని అది కూడా రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని భారీ కమర్షియల్ నిర్మాణం చేశారని స్థానికులు పేర్కొన్నారు. టౌన్ ప్లానింగ్ ఏసీపీ, సెక్షన్ ఆఫీసర్ స్థాయి అధికారులపై తీవ్రమైన అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిహెచ్ఎంసి నిబంధనలను అమలు చేయాల్సిన బాధ్యత ఉన్నవారే వాటిని తుంగలో తొక్కుతూ అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన సమయంలో, 'సర్దుబాటు' పేరుతో భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మల్కాజ్గిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ స్థాయి వరకు ఈ వ్యవహారం చేరిందా.? లేదా వారి సహకారంతోనే ఈ దందా నడుస్తోందా.? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం భారీగా కోల్పోతున్నప్పటికీ, ఉన్నత అధికారుల్లో మాత్రం చలనం కనిపించడం లేదు. ఎన్ని పత్రికా కథనాలు వచ్చినా, ఫిర్యాదులు వెళ్లినా మల్కాజ్గిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసీపి, సెక్షన్ ఆఫీసర్ వ్యవహారాలలో పరిస్థితి మారడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలు కేవలం కాగితాలపైనేనా.? లేక డబ్బు ఉంటే చాలు అన్న ధోరణేనా.? అని ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉండగా, మల్కాజ్‌గిరి టౌన్ ప్లానింగ్ కార్యాలయంలో అవినీతి 'సిస్టమ్'గా మారిందనే విమర్శలు మరింత బలపడుతున్నాయి. అక్రమ సంపాదనే లక్ష్యంగా అధికారులు పనిచేస్తున్నారా.? లేక ప్రభుత్వ పరిపాలన పూర్తిగా విఫలమైందా.? అన్నది ఇప్పుడు కీలక ప్రశ్నగా మారింది. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ సిబ్బంది అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే, అక్రమ నిర్మాణాల మాఫియా మరింత విస్తరించే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# లియోస్ క్లబ్ ఉమెన్స్ ఎక్స్లెన్స్ అవార్డు ఉత్సవాలు

**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** లియోస్ క్లబ్, లిఫ్ట్ ఈచ్ అథర్ సొసైటీ సంయుక్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని షి సెలబ్రేట్ హర్ 2026 పేరుతో నిర్వహించిన ఉమెన్స్ ఎక్స్లెన్స్ అవార్డ్ ప్రదానోత్సవం మినర్వా కన్వెన్షన్ లో ఈ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన మహిళలకు లియోస్ క్లబ్ నిర్వాహకులు ప్రత్యేకించి అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా పాల్గొన్న సుప్రీం కోర్టు ప్రముఖ మహిళ న్యాయవాది డా లీలపద్మవతి, బీజేపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కొల్లి మాధవి,డైరెక్టర్ ఆసియా అరబ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ డా సబ ఫాతిమా నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా క్లబ్ వ్యవస్థాపకులు కె రాకేష్ మాట్లాడుతూ మహిళ సమర్థవంతంగా ఉంటేనే దేశం అభివృద్ధి పదంలో ఉంటుందన్నారు. మహిళా సేవలను గుర్తించి ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు చేయడశీ వారికి ప్రేరణ ఇస్తుందన్నారు. అందుకు స్ఫూర్తి లియోస్ క్లబ్ సభ్యులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో లియోస్ క్లబ్ నిర్వాహక సభ్యులు డా దాస్,రత్నా చౌదరి,కోట



మౌనిక,సంధ్య,అన్నపూర్ణ మోహన్, శంకర్, ప్రముఖ శాస్త్రవేత్త తిరునగరి స్వామినాథన్ ,నీరజ రాజేష్ లు పాల్గొన్నారు.






## 'విశ్వనాధ్ & సన్స్" టీజర్ రిలీజ్...

### షూటర్ జీవితంతో ప్రేమకథ కలిపి వెంకీ అట్లూరి కొత్త ప్రయోగం

సౌత్ స్టార్ హీరో సూర్య నటిస్తున్న తాజా చిత్రం "విశ్వనాధ్ ఒ సన్స్" పై ప్రేక్షకుల్లో ఆసక్తి రోజురోజుకూ పెరుగుతోంది. ప్రతిభావంతుడైన దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై ప్రముఖ నిర్మాత నాగవంశీ నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ ఈ సినిమాను సమర్పిస్తోంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన టీజర్‌ను మేకర్స్ విడుదల చేయగా, అది సోషల్ మీడియాలో మంచి స్పందనను అందుకుంటోంది. టీజర్‌ను పరిశీలిస్తే ఇది సాధారణ కమర్షియల్ సినిమా కాకుండా భావోద్వేగాలతో నిండిన స్పోర్ట్స్ డ్రామాగా ఉండబోతుందని అర్థమవుతోంది. ముఖ్యంగా ఓ షూటర్ స్పోర్ట్స్ పర్సన్ జీవితాన్ని, అతని కష్టాలు, విజయాలు, వ్యక్తిగత జీవితం చుట్టూ కథ నడుస్తున్నట్టు టీజర్‌లో చూపించారు. ఇందులో హీరో పాత్రకు గాఢమైన భావోద్వేగాలు, జీవితంలో ఎదురైన పోరాటాలు ప్రధానంగా కనిపిస్తున్నాయి. ఈ చిత్రంలో సూర్యకు జంటగా యువ నటి అమిత బైజు నటిస్తోంది. టీజర్‌లో వీరి మధ్య ఉండే ప్రేమకథ కూడా కథలో కీలక పాత్ర పోషించనున్నట్టు సంకేతాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా హీరో 40 ఏళ్ల వయసులో ఎదుర్కొనే ప్రేమకథను దర్శకుడు చాలా హృద్యంగా చూపించబోతున్నట్టు టీజర్ ద్వారా తెలుస్తోంది. ఈ అంశం సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని అభిమానులు భావిస్తున్నారు.

టీజర్‌లో విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ కూడా ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నాయి. షూటింగ్ రేంజ్‌లో జరిగే సన్నివేశాలు, స్పోర్ట్స్ నేపథ్యంతో రూపొందించిన సన్నివేశాలు సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. వెంకీ అట్లూరి గత చిత్రాల మాదిరిగానే ఈ సినిమాలో కూడా భావోద్వేగాలను ప్రధానంగా చూపించబోతున్నట్టు టీజర్ స్పష్టం చేస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ వేగంగా కొనసాగుతోంది. మేకర్స్ ఇప్పటికే ఈ చిత్రాన్ని జూలైలో విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. స్పోర్ట్స్, ప్రేమ, భావోద్వేగాల మేళవింపుగా తెరకెక్కుతున్న "విశ్వనాధ్ ఒ సన్స్" సినిమా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించనుందా అనేది చూడాలి. టీజర్ మాత్రం సినిమాపై మంచి అంచనాలను క్రియేట్ చేసింది.

### బాలీవుడ్

## 'రామాయణ'లో కుంభకర్ణుడిగా 'పంచాయత్' నటుడు!

బాలీవుడ్ దర్శకుడు నితేష్ తివారీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న 'రామాయణ' చిత్రానికి సంబంధించి ఒక ఆసక్తికరమైన అప్‌డేట్ వెలువడింది. ప్రముఖ వెబ్ సిరీస్ 'పంచాయత్'లో ప్రహ్లాద్ చా పాత్రతో ఫేమస్ అయిన నటుడు ఫైసల్ మాలిక్ ఈ చిత్రంలో కుంభకర్ణుడి పాత్రను పోషించబోతున్నట్లు తెలుస్తుంది. గతంలో ఈ పాత్ర కోసం బాబీ డియోల్ పేరు వినిపించినప్పటికీ, ఫైసల్ మాలిక్ యొక్క భారీ కాయం, సహజ సిద్ధమైన ఆహార్యం ఈ పాత్రకు అతికినట్లు సరిపోతాయని భావించిన చిత్రబృందం ఆయనను ఖరారు చేసింది. ఇప్పటికే ఫైసల్ మాలిక్ ముంబైలో తన మొదటి షెడ్యూల్ షూటింగ్‌ను కూడా పూర్తి చేసినట్లు సమాచారం. రావణుడిగా నటిస్తున్న కన్నడ స్టార్ యష్‌తో కలిసి ఆయన కీలక సన్నివేశాలలో నటించారు. ఈ సినిమాలో కుంభకర్ణుడి పాత్రను అత్యంత భారీగా, విజువల్ వండర్‌గా చూపించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. హాలీవుడ్ చిత్రం 'అవతార్' తరహాలో అత్యాధునిక గ్రాఫిక్స్ (ఎఖీశ) సహాయంతో ఈ పాత్రను డిజైన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం అంతర్జాతీయ యాక్షన్ మరియు విజువల్ ఎఫెక్ట్స్ బృందం పనిచేస్తోంది. రణబీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా, సన్నీ డియోల్ హనుమంతుడిగా నటిస్తున్న ఈ మెగా ప్రాజెక్టులో ఫైసల్ మాలిక్ చేరడం సినిమాపై అంచనాలను మరింత పెంచింది. త్వరలోనే ఈ భారీ పౌరాణిక చిత్రానికి సంబంధించి మరిన్ని అధికారిక వివరాలు వెల్లడి కానున్నాయి.



## వింటేజ్ పవర్‌స్టార్‌ని చూస్తారు

'పవన్‌కల్యాణ్ సినిమా అనగానే కథ కూడా వినకుండా ఒకే చెప్పాను. ఇండస్ట్రీకి వచ్చిన నాటి నుంచి పవన్ స్టార్‌డమ్ గురించీ, పవనిజం గురించి వింటూవుండేదాన్ని. ఆయనతో ఒక్క సినిమా అయినా చేయాలని కలలు కనేదాన్ని. 'ఉస్తాద్ భగత్‌సింగ్'తో నా కల నిజమైంది' అంటూ ఆనందం వెలిబుచ్చింది నటి రాశీఖన్నా. పవన్‌కల్యాణ్‌కి జోడీగా ఆమె నటించిన 'ఉస్తాద్ భగత్‌సింగ్' చిత్రం ఈ నెల 29న విడుదల కానుంది. ఈ సందర్భంగా సోమవారం రాశీఖన్నా మీడియాతో ముచ్చటించింది. "గబ్బర్‌సింగ్' లాగే ఇది కూడా చాలా ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుంది. ఇదొక ఫ్యామిలీ సినిమా. ఇందులో వింటేజ్ పవర్‌స్టార్‌ని చూస్తారు. ఇందులో నా పాత్ర పేరు శ్లోక. మోడరన్ అమ్మాయి. కథలో ప్రాధానత్య ఉన్న పాత్ర. దర్శకుడు హరీశ్‌శంకర్ ఈ సినిమాను అద్భుతంగా తీర్చిదిద్దారు. ఆయన చాలా స్మార్ట్. మాస్ పల్స్ తెలిసిన డైరెక్టర్. సాధారణంగా 120రోజులు పట్టే షూటింగ్‌ని కేవలం 40 రోజుల్లో పూర్తి చేశారు. సరిగ్గా నిద్ర కూడా పోకుండా ఈ సినిమాకోసం కష్టపడ్డారు. లొకేషన్లోనే డైలాగులు కూడా రాసిచ్చేవారు. వృత్తిపట్ల ఆయనలోని అంకితభావం నన్నెంతో ఆకర్షించింది.మేం కూడా పవన్‌కల్యాణ్ టైమింగ్స్‌కి అనుగుణంగా పగలు రాత్రి తేడా లేకుండా కొన్నిసార్లు 24గంటల షిఫ్టులు పనిచేశాం' అని తెలిపింది రాశీఖన్నా. శ్రీలీల కాంబినేషన్ సీన్స్ తనకు లేవని, ప్రతి పాత్రా దేనికదే ప్రత్యేకంగా ఉంటుందని, మైత్రీ అధినేతలు నవీన్, రవిశంకర్ సినిమాకోసం ప్రాణం పెట్టే నిర్మాతలని, బడ్జెట్ విషయంలో రాజీ పడరని, ఈ సంస్థలో మళ్లీ మళ్లీ సినిమాలు చేయాలనుందని ఆశాభవం వ్యక్తం చేసింది రాశీఖన్నా.

## పదేళ్ల నిరీక్షణకు తెర..

### త్వరలో తల్లి కాబోతున్న పాపులర్ నటి.!



బాలీవుడ్ బుల్లితెర మోస్ట్ పాపులర్ జంట దివ్యాంక త్రిపాఠి, వివేక్ దహియా త్వరలోనే తల్లిదండ్రులు కాబోతున్నట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించిన వార్తలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 2016 జూలై 8న వివాహం చేసుకున్న ఈ జంట, పెళ్లయిన పదేళ్ల తర్వాత తమ మొదటి బిడ్డను ఆహ్వానించడానికి సిద్ధమవుతున్నట్లు జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. 'యే హై మొహబ్బతేన్' సీరియల్ సెట్స్‌లో మొదలైన వీరి ప్రేమ ప్రయాణం పెళ్లి పీటల వరకు వెళ్ళింది. ప్రస్తుతం దివ్యాంక ఆరో నెల గర్భవతి అని, ఈ ఏడాది జూన్ నెలలో ఆమె ప్రసవం ఉండవచ్చని సన్నిహిత వర్గాల నుంచి సమాచారం. ఈ క్రమంలో ముంబైలో దివ్యాంక సీమంతం (బేబీ షవర్) వేడుకను అత్యంత సన్నిహితుల మధ్య నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో కూడా దివ్యాంక గర్భం గురించి పలుమార్లు పుకార్లు వచ్చినప్పటికీ, ఈసారి ఆమె గత కొంతకాలంగా షూటింగులకు దూరంగా ఉండటం, సోషల్ మీడియాలో పెద్దగా కనిపించకపోవడంతో ఈ వార్తలు నిజమేనని అభిమానులు నమ్ముతున్నారు.

## గడపల తోరణాలే గంతులు వేసెనుగా..




కొత్త ప్రతిభను పరిచయం చేయాలనే దృక్పథంతో హీరో కిరణ్ అబ్బవరం తన కేఏ ప్రొడక్షన్స్ పతాకంపై సుమైనా స్టూడియోస్‌తో కలిసి నిర్మిస్తున్న వైవిధ్యకథాచిత్రం 'తిమ్మరాజుపల్లి టీవీ'. సాయితేజ్, వేద జలంధర్ జంటగా నటిస్తున్నారు.

వి.మునిరాజు దర్శకుడు. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ పీరియాడిక్ డ్రామా త్వరలోనే థియేట్రికల్ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా సోమవారం ఈ సినిమా నుంచి ఓ పాటను విడుదల చేశారు. 'కొమ్మ కొమ్మలో కోయిల కూయంగ, తెల్లవారే మా పల్లె పచ్చపచ్చంగ.. ఎచ్చని ఎలుగు సీరే కట్టే సక్కంగ.. ముగ్గుల పూలు పెట్టి మెరిసే అందంగా.. గడపల తోరణాలే గంతులు వేసెనుగా.. పూవుల పరిమళాలే గాలులు వీచెనుగా.. ముస్తాబవుతున్నాదీ శివరాతిరి పండక్కి ఊరు.. చిన్నాపెద్దల్లోన మొదలయ్యెను జాతర జోరు..' అంటూ పల్లెల్లో జరిగే శివరాత్రి పర్వదినాన్ని ఆవిష్కరిస్తూ ఈ పాట సాగింది. ప్రదీప్ కొట్టె, స్వాతి కరిమిరెడ్డి, అమ్మ రమేష్, సత్యనారాయణ, లతీష్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: అక్షయ్‌రామ్ పొదిశెట్టి, సంగీతం: వంశీకాంత్ రేఖన.

## హృతిక్ రోషన్ కొత్త సాహసం..

### సోదరుడు ఈషాన్‌తో కలిసి క్రేజీ కామెడీ మూవీ!



బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ తన సోదరుడు ఈషాన్ రోషన్‌తో కలిసి సినీ నిర్మాణ రంగంలో సరికొత్త అడుగులు వేస్తున్నాడు. వీరిద్దరి కలయికలో 'మెస్' అనే క్రేజీ కామెడీ ఎంటర్టైనర్ రాబోతుండగా.. హృతిక్ రోషన్ తన సొంత బ్యానర్ 'ఎ=శ ఫిలిమ్స్' ద్వారా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాడు. ఈషాన్ రోషన్ ఈ ప్రాజెక్టులో కీలక భాగస్వామిగా వ్యవహరిస్తున్నాడు.ఈ సినిమా కథ విషయానికి వస్తే . ఒక దొంగల ముఠా ఒక ఇంట్లోకి చోరీ కోసం ప్రవేశించగా, ఆ ఇంటి యజమాని OCDతో బాధపడుతుంటాడు. అయితే ఇంటి యజమాని పెట్టే తిప్పలకు దొంగలు ఎలా ఇబ్బంది పడ్డారు, అక్కడి నుంచి వారు ఎలా తప్పించుకున్నారనే అంశాలతో దర్శకుడు రాజేష్ కృష్ణన్ పూర్తిస్థాయి కామెడీతో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. రాజేష్ కృష్ణన్ గతంలో 'లూట్‌కేస్', 'క్రూ' వంటి చిత్రాలతో విజయాలు అందుకున్నాడు.మరోవైపు హృతిక్ రోషన్ తన సోదరుడిని నిర్మాతగా పరిచయం చేస్తూ అమెజాన్ ప్రైమ్ వీడియో కోసం ఈ భారీ ప్రాజెక్టును పట్టాలెక్కించడం ప్రస్తుతం బాలీవుడ్‌లో హాట్ టాపిక్ అయింది. వీరు ఇప్పటికే ప్రైమ్ వీడియోతో కలిసి 'స్టార్మ్' అనే వెబ్ సిరీస్‌ను కూడా ప్రకటించారు. నేరుగా ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లో విడుదల కానున్న ఈ 'మెస్' సినిమా షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుంది. త్వరలోనే ఈ చిత్రంలో నటించబోయే ఇతర నటీనటుల వివరాలను చిత్ర యూనిట్ అధికారికంగా వెల్లడించనుంది.

# కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలపై బీజేపీ ఫైర్

**- రాష్ట్ర ప్రజలకు హామీలను నెరవేర్చాలని తహసీల్దార్ కు వినతిపత్రం అందజేత**



**వేములవాడ (ప్రశ్న న్యూస్ )** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలుపై బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో బీజేపీ నాయకులు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్, రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ, రేగుల మల్లికార్జున్, కౌన్సిలర్లు కొండ్లెపు ముత్యం, మైలారం శ్రీనివాస్, వంగల శ్రీనివాస్, రేగుల శ్రీకాంత్, బోనాల శివ, మామిండ్ల లక్ష్మీరాజం, రేగుల రాజ్‌కుమార్, బిల్ల కృష్ణ, గుడిసె మనోజ్ కుమార్, వివేక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అనంతరం తెలంగాణ అసెంబ్లీలో వందేమాతరం గీతాన్ని అవమానించారంటూ ఎంఐఎం పార్టీపై బీజేపీ నాయకులు తీవ్రంగా స్పందించారు. నిరసనగా ఎంఐఎం పార్టీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. భారతదేశంలో నివసించే ప్రతి ఒక్కరూ వందేమాతరం గీతాన్ని గౌరవించాల్సిందేనని హెచ్చరించారు.

# వేములవాడలో గెలిచిన బీజేపీ కౌన్సిలర్లకు ఘన సన్మానం



**వేములవాడ (ప్రశ్న న్యూస్ )** శ్రీ రాజరాజేశ్వరి మున్నూరు కాపు నిత్యాన్న సత్రం ఆధ్వర్యంలో వేములవాడ పట్టణ బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్లకు మంగళవారం ఘనంగా సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా సత్రం నిర్వాహకులు కొండ దేవయ్య మాట్లాడుతూ, ఇటీవల ఎన్నికల్లో గెలిచిన అన్ని కౌన్సిలర్లను సన్మానించే కార్యక్రమంలో భాగంగా బీజేపీ కౌన్సిలర్లను సత్కరించడం జరిగిందని తెలిపారు. రాజన్న క్షేత్రంలో గెలవడం అదృష్టంగా భావించి, ప్రతి కౌన్సిలర్ తమ తమ వార్డుల్లో సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.అనంతరం భాజపా సీనియర్ నేత ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ, కులాలకు అతీతంగా సామాజిక సేవలో ముందుండే కొండ దేవయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్రం ప్రతినిధులు కూరగాయల మల్లేశం, కూరల దేవయ్య, పట్టణ బీజేపీ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్, బీజేపీ కౌన్సిలర్లు కుమ్మరి శంకర్, మంగళ శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్, బోనాల సాగరిక, శివ, రేగుల శ్రీకాంత్, మామిళ్ల లక్ష్మీరాజ్యం, కోలదన్ను జవాజీ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్‌లో రంజాన్ తోఫా కిట్ల పంపిణీ



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా కిట్ల పంపిణీ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. మంగళవారం మేడ్చల్ పట్టణంలోని ముస్లింల కమ్యూనిటీ హాల్ వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మేడ్చల్ పట్టణంలోని జిందా షా మదార్ దర్గా మసీదు ఆధ్వర్యంలో ఈ కీట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. అనంతరం ముస్లిం సోదరులకు కిట్లను అందజేశారు. ముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ప్రతి నిరుపేద ముస్లిం కుటుంబం పండుగ జరుపుకోవాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం రంజాన్ తోఫాలను పంచుతోందని తెలిపారు. మేడ్చల్ సర్కిల్ పరిధిలోని మూడు డివిజన్ల లో మసీదులకు ఇఫ్తార్ విందు కోసం ప్రభుత్వం తరఫునుంచి డబ్బులు మంజూరు చేసా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సి రమేష్,మాజీ కౌన్సిలర్లు కౌడే మహేష్,మణికంఠ గౌడ్,దేవరాజ్, చాపరాజు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివ శంకర్ ముదిరాజ్,కాంగ్రెస్ నాయకులు బాల్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్ సంతోష్ గౌడ్ మల్లేష్ గౌడ్ రామన్న గారి రఘు మైనారిటీ నాయకులు సయ్యద్ లాయక్ అలీ, మహబూబ్ అలీ ఎండి రఫీక్, ఎండి ఆరిఫ్,ఎండి జమాల్, సయ్యద్ ఇనాయత్ అలీ , ఎండి కాలేద్ తదితరులు పాల్గొన్నారు

# బూరుగుపల్లిలో నిలిచిపోయిన డి-5 కాలువ పనులపై అధికారుల ఫీల్డ్ విజిట్



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్ )** రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలం, బూరుగుపల్లి గ్రామంలో మధ్యలోనే నిలిచిపోయిన డి-5 కాలువ పనులపై ఇరిగేషన్ శాఖ అధికారులు మంగళవారం ఫీల్డ్ విజిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ ఏఈ, వర్క్ ఇన్స్పెక్టర్ గ్రామానికి చేరుకొని కాలువ పనుల ప్రస్తుత పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.కాలువ పనులు ఎక్కడ వరకు జరిగాయి, ఎక్కడ నిలిచిపోయాయనే వివరాలను మ్యాప్ ఆధారంగా అధికారులు సమగ్రంగా పరిశీలించి వివరించారు.అలాగే గతంలో ఈ కాలువ పనులకు సంబంధించి విడుదలైన నిధులు, పూర్తయిన పనుల స్థితి వంటి అంశాలను కూడా వివరించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు శ్రద్ధగా విని, త్వరలోనే పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బోయినిపల్లి ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్,గ్రామ ఉప సర్పంచ్ కల్లెపల్లి చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు వన్నెల రమణారెడ్డి,పార్టీ మండల నాయకులు కొలుపుల ప్రవీణ్,పెంచాల సత్తయ్య,కొలుపుల మల్లేశం, భాజపా నేత పెంచాల మహేష్,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పోతారం గ్రామం భూముల దందాకు అడ్డా

- భూముల వ్యవహారంలో ఎంత డబ్బు ఎవరెవరి చేతులు మారాయి?
- అన్యకాంతమవుతున్న వ్యవసాయ భూములు.
- పేదల భూములను గద్దల తన్నుకు పోతుంటే రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.
- పోతారంలో రెవెన్యూ కను సన్నల్లోనే భూముల దందా జరుగుతుందా. ?
- భూ బకాసురుల పెత్తనమును అరికట్టేది ఎవరో.?
- భూభారతి చట్టం భూ బకాసురులకు ఆదాయమా? పేద ప్రజలకు శాపమా.?





**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని రెవెన్యూ డివిజన్ పరిధిలోని పోతారం గ్రామంలో పేద ప్రజల భూములను దోచుకున్నోడికి దోచుకున్నంత అనే సందంగా విచ్చలవిడిగా భూములను ఆక్రమించుకొని మాకు ఎవరు అడ్డు లేరు అనే విధంగా వ్యవసాయ భూములను కబ్జా చేసుకుని కోట్లకు పడగలెత్తుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గరీబ్ హటావో అనే పేదరిక నిర్మూలనకు కాంగ్రెస్ పార్టీ ప్రజల కొరకు ముందు వస్తే ఈనాటి పరిస్థితులలో పోతారం గ్రామంలో పేద ప్రజలకు ఉన్న భూములను బడా బాబులు కబ్జా చేస్తే వారిని ఆదుకునే నాధులే కరువైనారు. ప్రజల అభివృద్ధి సంక్షేమం అంటే భూ కబ్జా కోరలకు నిలయంగా పోతారం మారింది అనడంలో అతిశయోక్తి లేదు. పేద ప్రజలంటే ప్రభుత్వం ప్రభుత్వం అంటేనే పేద ప్రజలు అని గద్దెనెక్కి. ప్రజల నోళ్లల్లో మట్టి కొడుతున్న భూ కబ్జా కారులు మారుమూల ప్రాంతమైన మంథని నియోజక వర్గం వ్యవసాయానికి నిలయంగా ఆధారపడి పేద ప్రజలు జీవిస్తున్నారు ఆ ఆధారమే లేకుంట చేస్తే పేద ప్రజలు ఎవరికి మొరపెట్టుకోవాలి. పోతారం లోని వ్యవసాయ భూములు గోదావరి నది పరివాహక నల్ల రేగడి సారవంతమైన భూములు అయినప్పటికీ. నీటి వనరుల సౌకర్యం ఎక్కువగా ఉన్నది . భూ బకాసురుల కన్ను పోతారం వ్యవసాయ భూములపై పడింది ఈ ప్రాంతంలో రాజకీయ నాయకుల అండ దండలు ఉన్నవా. బడా బాబుల అజమాయిషి. ఉన్నదా. లేదా రెవెన్యూ అధికారుల నిర్లక్ష్య వైఖరి? భూభారతి చట్టం భూ కబ్జాకోరుల దందాకు నిలయమా. పేద ప్రజల కష్టాలను తీర్చే నాధుడు ఎవరు. భగవంతునికి మొరపెట్టుకోవాల లేదా వ్యవసాయానికి తెచ్చిన పురుగుల మందులను తాగి ఆత్మహత్యలే శరణ్యమా. మంథని నియోజకవర్గంలోని మేధావులారా సామాజిక రాజకీయ విశ్లేషకులారా ఒక్కసారి ఆలోచించండి. ఇకనుండి అయినా ఈ భూ బకాసురుల నుండి. ప్రజలను కాపాడాలని. జిల్లా అధికార యంత్రాంగం మండల రెవెన్యూ యంత్రాంగం దీనిపై దృష్టి పెట్టి పేద ప్రజలకు న్యాయం జరిగే విధంగా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు.

# మత సామరస్యానికి నిలువెత్తు నిదర్శనం

**- సొంత నిధులతో మసీదులో సౌకర్యాలు కల్పించిన మణికంఠ గౌడ్**

**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** రాజకీయమంటే అధికారం మాత్రమే కాదు, అది బాధ్యత అని నిరూపించారు మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ నేత రామన్న గారి మణికంఠ గౌడ్. మత సామరస్యానికి అద్దం పడుతూ, ముస్లిం సోదరుల ఇబ్బందులను తన సొంత ఖర్చుతో తీర్చి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు.

### అడగగానే స్పందన.. అండగా నిలిచిన వైనం..

రాయిలాపూర్ లోని పెద్ద మసీదుకు వచ్చే ముస్లిం సోదరులు గత కొంతకాలంగా మౌలిక వసతుల లేమితో సతమతమవుతున్నారు. ముఖ్యంగా బాత్రూంలు, సెప్టిక్ ట్యాంక్ సౌకర్యం లేకపోవడంతో వారు పడుతున్న ఇబ్బందులను మణికంఠ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన మణికంఠ గౌడ్ ప్రభుత్వ నిధుల కోసం వేచి చూడకుండా, ఏమాత్రం ఆలస్యం చేయకుండా దాదాపు లక్ష రూపాయల తన సొంత నిధులతో యుద్ధ ప్రాతిపదికన రెండు బాత్రూంలు, ఒక సెప్టిక్ ట్యాంక్ నిర్మించి ఇచ్చారు. ఆయన చూపిన ఈ చొరవను చూసి స్థానిక ముస్లిం పెద్దలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### భక్తిశ్రద్ధలతో ఇఫ్తార్ విందు.. పెనవేసుకున్న బంధాలు..

రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని రాయిలాపూర్ పెద్ద మసీదులో మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ వేడుకకు ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. అందరితో కలిసి విందులో పాల్గొన్న మణికంఠ గౌడ్, ముస్లిం సోదరులకు ప్రేమపూర్వక రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కులమతాలకు అతీతంగా అందరం కలిసి మెలిసి



ఉండాలని, ఒకరి కష్టాల్లో ఒకరం పాలుపంచుకోవడమే నిజమైన మానవత్వమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

### ప్రశంసల జల్లు..

పదవిలో ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజల చెంత ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మణికంఠ గౌడ్ తీరుపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా మైనారిటీ సోదరుల పట్ల ఆయన చూపిస్తున్న ఆదరాభిమానాలు మత సామరస్యానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తున్నాయి.

# పటాన్చెరు మార్కెట్ కమిటీ నూతన పాలక మండలికి ఘన సన్మానం

**- రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలి: మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలరాజ్**



**పటాన్చెరు( ప్రశ్న న్యూస్ )**పటాన్చెరు నియోజకవర్గ మార్కెట్ కమిటీ నూతన పాలక మండలికి మర్యాదపూర్వక సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన శివానందం, వైస్ చైర్మన్ రాజశేఖర్ డైరెక్టర్ లు హమీద్,సందీప్ లను మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలరాజు మరియు చిన్న ముదిరాజ్, మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ బాలరాజు మాట్లాడుతూ.. నూతన పాలక మండలి ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా రైతులకు మార్కెట్ యార్డులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు.మార్కెట్ కార్యకలాపాల్లో పారదర్శకతను పాటిస్తూ, రైతులకు గిట్టుబాటు ధర దక్కేలా కృషి చేయాలన్నారు.నియోజకవర్గంలోని రైతుల అవసరాలకు అనుగుణంగా మార్కెట్ కమిటీని ఆదర్శంగా తీర్చిదిద్దాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉగాది నుంచి ప్రతి ఇంటిపై కాషాయ జెండా ఉండాలి



**దర్పల్లి(ప్రశ్న న్యూస్)** ధర్పల్లి మండల కేంద్రంలో ఉగాది నాటి నుండి ప్రతి ఇంటిపై కాషాయ జెండా ఎగరాలని సంకల్పంతో ధర్పల్లి హనుమాన్ మందిర్ వద్ద ఉదయం6 గంటల నుంచి 10 గంటల వరకు కాషాయ జెండా పంపిణీ కార్యక్రమం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బిజెపి ధర్పల్లి మండలం అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, యువమోర్చా అధ్యక్షుడు దోర్నాల రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు హిందువైనా ప్రతి ఒక్కరూ చాలా తీసుకెళ్లండి ఇంటిపై ఎగిరేయుండి హిందువుగా జీవించు హిందూవు గా మరణించు అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జీర్ర మైపాల్ యాదవ్, దోర్నాల రాజశేఖర్, చిలుక మహేష్, తెడ్డు శంకర్, గొల్ల మల్లయ్య, చిలుక నరేష్, వివేక్, చంద్రమౌళి, మనోజ్, అచ్యుత్ రాజ్, నితిన్, ధనుంజయ్, భారత్, రోహిత్,దాసరి రవి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ విమర్శలపై ప్రభుత్వ విప్ ఆది కౌంటర్

**- రైతులకు పూర్తి భద్రత, పేదలకు సంక్షేమమే లక్ష్యం**

**- అసెంబ్లీలో విప్ ఆది శ్రీనివాస్ వ్యాఖ్యలు**



**వేములవాడ (ప్రశ్న న్యూస్ )** ప్రజా ప్రభుత్వంలో రైతులకు పూర్తి భద్రత కల్పిస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంగళవారం అసెంబ్లీలో తెలిపారు. రైతు భరోసా, వ్యవసాయ పరికరాలు, సన్నాల కొనుగోలుకు బోనస్ వంటి పథకాల ద్వారా రైతులకు మద్దతు ఇస్తున్నామని పేర్కొన్నారు.రాష్ట్రంలో 71.86 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి సాధించామని, కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి స్థాయిలో ఉపయోగించకపోయినా ఎల్లంపల్లి నీటితో రికార్డు స్థాయిలో పంటలు పండించగలిగామని వివరించారు.ఇప్పటి వరకు 3.76 లక్షల మందికి పట్టా పాస్ పుస్తకాలు, 15.12 లక్షల మందికి రేషన్ కార్డులు అందించామని, సుమారు మూడు కోట్ల మందికి ఆహార భద్రత కల్పిస్తున్నామని తెలిపారు. గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, ఇప్పుడు ప్రతి పేదవాడికి సన్నబియ్యం అందుతున్నదని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గ్రామాల అభివృద్ధి వేగవంతమవుతోందని, మహిళా సంఘాలకు 600 బస్సులు కేటాయించామని తెలిపారు. గద్దర్ పేరుతో అవార్డులు ప్రారంభించామని, గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే సమ్మక్క-సారళమ్మల అభివృద్ధికి రూ.150 కోట్లు ఖర్చు చేశామని వివరించారు.చివరగా, బీఆర్ఎస్ నాయకులు అబద్ధాలు మానుకుని ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని సూచించారు.

# అధికారులది ఇంత అవినీతా.?

- మున్సిపల్ ఆదాయానికి తూట్లు
- అక్రమ నిర్మాణాలకు కాప్రా సర్కిల్ అధికారుల అండ.?
- రెండుసార్లు సీజ్ చేసినా మళ్లీ యదేచ్ఛగా నిర్మాణం
- భారీ స్థాయిలో సెటిల్మెంట్ చేశారన్న ఆరోపణలు





**కాప్రా (ప్రశ్న న్యూస్)** మున్సిపల్ శాఖలో అధికారుల అవినీతి అంతా ఇంతా కాదు ప్రభుత్వ ఆదాయానికే గండికోడుతూ కోట్లు గడించుకుంటున్నారన్న ఆరోపణలు తీవ్రంగా ఉన్నాయి అందులో భాగంగా ఉప్పల్ జోన్ పరిధిలోని కాప్రా సర్కిల్లో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ చట్టాలను అమలు చేయాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు అవినీతికి అండగా నిలిచి అక్రమ నిర్మాణాలకు ప్రోత్సాహం ఇస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### రెండుసార్లు సీజ్ చేసిన భవనం మళ్లీ నిర్మాణం..

చర్లపల్లి
డివిజన్ పరిధిలోని రైల్వే స్టేషన్ ముందు అక్రమ నిర్మాణాన్ని రెండుసార్లు అధికారులు సీజ్ చేశారు రెండవసారి షటర్లకు తాళాలు వేసి మరి సీజ్ చేశారని అధికారులు తెలిపారు కానీ నిర్మాణ పనులు ఏదేచ్ఛగా జరిగి ప్రారంభానికి సిద్ధంగా ఉంది దీని వెనుక అధికారులకు దాదాపుగా 10 లక్షల వరకు అందాయన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే ఇటీవల అదే భవనాన్ని నిర్మాణదారుడు మళ్లీ శర వేగంగా పూర్తి చేసి గృహప్రవేశానికి సిద్ధం చేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.

### ప్రజా ప్రతినిధుల పేరుతో అధికారుల సహకారం.?

అక్రమ నిర్మాణం కొనసాగడానికి ప్రజా ప్రతినిధుల అండదండలు, మున్సిపల్ అధికారుల సహకారం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని భారీగా దెబ్బతీస్తూ అక్రమ నిర్మాణాలకు మద్దతు ఇస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.రెండుసార్లు సీజ్ అయినా పనులు ఆగలేదు. ఈ భవనాన్ని అధికారులు రెండు సార్లు సీజ్ చేసినప్పటికీ నిర్మాణదారుడు ఎటువంటి భయం లేకుండా పనులు కొనసాగించాడని ఎవరైనా ప్రశ్నిస్తే స్థానిక ఎమ్మెల్యే పేరు చెప్పి బెదిరిస్తున్నాడని అధికారులు కూడా ఇదే అదనుగా మౌనం వహిస్తున్నారు. వాస్తవానికి ఉప్పల్ ఎమ్మెల్యే అక్రమ నిర్మాణాలను అసలు ప్రోత్సహించారు కనీసం అధికారులకు వాటికోసం ఫోన్ కూడా చేయరు అలాంటిది స్థానిక ఎమ్మెల్యే పేరు అక్రమ నిర్మాణదారుడు ఉపయోగిస్తున్నాడని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చర్లపల్లి రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న ఈ భారీ బహుళ అంతస్తు భవనంలో పలుమార్లు కమర్షియల్ షట్టర్లు సీజ్ చేసినాతిరిగి తొలగించి పనులు కొనసాగించారనే విమర్శలు ఉన్నాయి.టౌన్ ప్లానింగ్ సిబ్బంది తూతూమంత్రంగా సీజ్ చేసి తమ బాధ్యతనుతప్పించుకుంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### అధికారులను మేనేజ్ మేనేజ్ చేశారా.?

చర్లపల్లి బహుళ అంతస్తుఅక్రమ నిర్మాణదారుడు బహిరంగంగానే ఎమ్మెల్యే పేరు చెప్పడం అధికారులను మేనేజ్ చేశాం, మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి అని స్థానికులకు సవాల్ విసురుతూ యదేచ్ఛగా తన అక్రమ నిర్మాణాన్ని ప్రారంభానికి సిద్ధం చేసుకుంటున్నాడు. దీంతో మున్సిపల్ వ్యవస్థపై అధికారులు పై ప్రజల్లో విశ్వాసం తగ్గిపోతుందని స్థానికులు మండిపడుతున్నారు. ఒక్క అధికారి అవినీతికి పాల్పడడం వలన పూర్తి మున్సిపల్ శాఖకే మచ్చ వస్తుందని అందుకోసమే డిప్యూటీ కమిషనర్ జోనల్ అందించాలని స్థానికులు కోరుతున్నారు.

### జోనల్ కమిషనర్ స్పందన కరువు..

కాప్రా సర్కిల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

అధికారుల అవినీతిపై లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేసిన జోనల్ కమిషనర్ స్పందించకపోవడంతోనే కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని దీనిపై కనీసం మల్కాజ్గిరి మున్సిపల్ కమిషనర్ అయిన స్పందిస్తారా లేక అవినీతిని ప్రోత్సహిస్తారా అన్న సందేహాలను స్థానికుల వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలకు సహకరించిన అధికారులపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే అడిషనల్ కలెక్టర్ స్థాయిలో విచారణ జరపాలని ప్రజలు కోరుతున్నారు.

మున్సిపల్ చట్టాలను బహిరంగంగా ధిక్కరిస్తూ జరుగుతున్న ఈ అక్రమ నిర్మాణాలు మున్సిపల్ అధికార వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయి అంటూ స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉప్పల్ జోనల్ కమిషనర్, ఎం ఎం సి మున్సిపల్ కమిషనర్ స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఈ అమ్మాయిలు నిజం కాదు..
# వారి ట్రాప్‌లో పడకండి

- ఎఐ వీడియోలపై సజ్జనార్ హెచ్చరిక




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) "మీరు ఒంటరిగా ఉంటున్నారా, ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని మాట్లాడుకోండి" అంటూ అమ్మాయిలు చెబుతున్నట్లుగా ఉన్న వీడియోల పట్ల అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరించారు. యువత ఒంటరితనాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు హనీట్రాప్ చేస్తున్నారని, ఏఐ జనరేటెడ్ వీడియోల ద్వారా ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారని సూచించారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా యువతకు సూచన చేశారు. "ఒంటరిగా ఉన్నారా? ఇంకెందుకు ఆలస్యం, ఈ యాప్ ఇన్‌స్టాల్ చేసుకోండి. అందమైన అమ్మాయిలు, ఆంటీలతో సరదాగా మాట్లాడండి. మీ రంగు, రూపంతో మాకు పనిలేదు" అంటూ సోషల్ మీడియాలో ఇబ్బడిముబ్బడిగా కనిపిస్తున్న ఈ యాడ్స్ వెనుక ఉన్నది తీయటి మాటలు కాదని, నిలువునా దోచేసే సైబర్ కేటుగాళ్ల ఉచ్చు అని పేర్కొన్నారు. ఈ వీడియోల్లో ఆకర్షణీయంగా కనిపిస్తున్న అమ్మాయిలు నిజం కాదని, అవన్నీ ఏఐ సాయంతో సృష్టించిన వీడియోలు అని తెలిపారు. మాయమాటలకు బుట్టలోపడి వారు సూచించిన యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకుంటే ముప్పు కొనితెచ్చుకున్నట్లేనని హెచ్చరించారు. ఆ లింక్ ద్వారా యాప్ డౌన్‌లోడ్ చేసుకోగానే, మీ ఫోన్‌లోని కాంటాక్ట్స్, గ్యాలరీ మొత్తం వారి అధీనంలోకి వెళ్లిపోతాయని అన్నారు. ఇక రాత్రిపూట సరదాగా మాట్లాడదామని వీడియో కాల్ చేస్తే అవతలి వైపు న్యూడ్ వీడియోలు ప్లే చేసి, స్క్రీన్‌పై ఉన్న మీ ముఖాన్ని రికార్డ్ చేస్తారని, ఆ తర్వాత దాన్ని మార్ఫింగ్ చేసి, మీ కాంటాక్ట్ లిస్ట్‌లోని బంధుమిత్రులకు పంపుతామంటూ బ్లాక్‌మెయిలింగ్ కు దిగుతారని హెచ్చరించారు. పరువు పోతుందన్న భయంతో వారు అడిగినంత ఇచ్చుకుంటూ పోతే మీ బ్యాంకు ఖాతాలు ఖాళీ అవ్వడం ఖాయమని సజ్జనార్ పేర్కొన్నారు. యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ తదితర సామాజిక మాధ్యమాల్లో ఇలాంటి మోసపూరిత ప్రకటనలు ఇస్తున్న వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆన్‌లైన్‌లో ఎవరూ మీకు ఊరికే స్నేహితులు కాబోరని, ఆ ఆకర్షణ వెనుక మీ డబ్బు, పరువు లాగేసే భారీ కుట్ర దాగి ఉందని గ్రహించాలని అన్నారు. క్షణికావేశంలో గుర్తుతెలియని ఫేక్ డేటింగ్, వీడియో కాలింగ్ యాప్స్ ఇన్‌స్టాల్ చేసుకుని జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. రాత్రి వేళల్లోనే ఈ యాడ్స్ దర్శనమిస్తున్నాయని జాగ్రత్తగా ఉండండని యువతకు సూచన చేశారు. ఒకవేళ ఇప్పటికే ఎవరైనా ఇలాంటి సైబర్ వలలో చిక్కుకుంటే, పరువుపోతుందేమో అని భయపడవద్దని, వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయండి లేదా సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

# జగ్గారెడ్డికి పీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలి


- కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ పీసీసీ అధ్యక్ష పదవిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ లాబీల్లో ఆయన మాట్లాడుతూ, పార్టీ సీనియర్ నేత జగ్గారెడ్డిని పీసీసీ అధ్యక్షుడిగా చేయాలని వ్యాఖ్యానించారు. ఆయన ఎప్పుడూ ప్రజల్లో ఉండే మాస్ లీడర్ అని కితాబిచ్చారు. ఆయనకు పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పచెబితే కాంగ్రెస్ పార్టీకి 100 సీట్లు కచ్చితంగా వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. జగ్గారెడ్డి మరో పీజేఆర్ అని ప్రశంసించారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే ఆదుకుంటారని అన్నారు. ఇటీవల సంగారెడ్డిలో జరిగిన ఒక కార్యక్రమంలో కూడా జగ్గారెడ్డిపై మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు ప్రశంసలు కురిపించారు. జగ్గారెడ్డి మానవత్వం ఉన్నమనిషి అని అన్నారు. ఆపదలో ఉన్నారని తెలిస్తే చాలు సహాయం అందిస్తారని అన్నారు.

# బోయిన్ పల్లి మార్కెట్‌లో
# దొంగలు,2 వీలర్స్ చోరీ

- మార్కెట్ లో గంజాయి, తాగుబోతులు,దొంగల హల్చల్
- తిరుమల గిరి క్రైం పోలీసులు సీసీ కెమెరాల్లో చోరీ దృశ్యాలు పరిశీలన
- తెలసిన వాళ్ల పనా, బయటవాళ్ల సాహసమా
- గతంలో పోయిన వాహనాలు మిర్యాలగూడలో లభ్యం



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో గుర్తు తెలియని వ్యక్తులు మార్కెట్లో సంచారం.అలాగే కాలం చెల్లిన వాహనాలను సైతం గుర్తు తెలియని వ్యక్తులు మార్కెట్ కార్యాలయం,క్యాంటీన్, పార్కింగ్ లో పార్కింగ్ చేస్తూ ఏండ్లు గడుస్తున్నా వాటిని తియ్యకుండా అక్కడే వదిలేస్తున్నారు.ఇలాంటి భారీ వాహనాలు సంవత్సరాల కొద్ది పార్కింగ్ చేయడంతో "తుప్పు పట్టి,వాహనాలకు చెందిన కొన్ని ఇనుప వస్తువులను చోరీ చేసి విక్రయిస్తూ వారి పంబంగడుపుకుంటున్నారు కేటుగాళ్లు. బోయిన్ పల్లి మార్కెట్ లో గత పదేళ్లుగా కార్లు,టాట ఏసీ, జేసిబీలు సైతం ఎంచక్కా పార్కింగ్ చేస్తూ,ఎవ్వరికీ దొరక్కుండా చలామణి అవుతున్నారు.ఈ నేపథ్యంలో బోయిన్ పల్లి మార్కెట్ లో వాహన దొంగల ముఠా హల్చల్.వారం రోజుల్లో రెండు ద్విచక్ర వాహనాలు చోరీకి గురైన సంఘటనలు తిరుమల గిరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు వెల్లువెత్తుతున్నాయి.అయితేక్రైం పోలీసులు రంగంలోకి దిగి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.బోయిన్ పల్లి మార్కెట్ లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో రికార్డు అయిన దృశ్యాలు పరిశీలించారు.పోలీసులు వారి స్టైల్ లో దర్యాప్తు చేపట్టారు.కానీ గత గురువారం ఉదయం"శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం ముందు మార్కెట్ కి వచ్చిన ఖరీదు దారుడు తన టూ వీలర్ వాహనాన్ని పార్కింగ్ చేసి కూరగాయలు కొనుగోలు చేయడానికి మార్కెట్ లోకి వెళ్లి వచ్చేసరికి ద్విచక్ర వాహనం మాయం.విషయం గమనించిన సదరు వ్యక్తి యుద్ధప్రాతిపదికన మార్కెట్ సెక్రటరీ ఈ.వేంకటేశాన్నీ సంప్రదించగా వేంటనే తిరుమల గిరి పోలీసులకు సమాచారం అందించారు.అలాగే మరో టూ వీలర్ ఐదు రోజుల క్రితం బిఎస్ఎం దుకాణంలో విధులు నిర్వహిస్తున్న గుమాస్తాది కూడా ద్విచక్ర వాహనం చోరీకి గురైనట్లు గమనించి వేంటనే తిరుమల గిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు.రెండు కేసులు నమోదు కావడంతో రంగంలోకి దిగిన క్రైం పోలీసులు. నేరస్థలను పట్టుకునే పనిలో పడ్డారు.ఎవ్వరికీ అర్థం కాని విషయం ఏమిటంటే డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో అనుమానితులులెక్కకు మించి సంచరిస్తుంటారు. వీరిని అడిగెవాడు, నీలదీసేవాడుమార్కెట్ లో కానరాడు. అందుకని అదే అదునుగా దొంగలు వారి పనిని సులభంగా పూర్తి చేసుకుంటారు. ఈ క్రమంలో మందుబాబులు, గంజాయి బ్యాచ్ కూడా మార్కెట్ లో హల్చల్ చేస్తున్నారు.వీరినిఅదుపులోకి తీసుకుందాం అనుకునే సరికి అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోకి జెప్అయిపోతారు.నేరం తిరుమల గిరి పోలీస్ స్టేషన్పరిధిలో తల దాచుకోవడం మాత్రం అల్వాల్,బోయిన్ పల్లి కార్ఖన పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండే నేరస్థులు పనే అని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### గతంలో ఇదే తరహాలో చోరీ..

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో గతంలో ఎస్ బి టి లో గుమాస్తా విధులు నిర్వహిస్తున్న సదరు వ్యక్తి తన ద్విచక్రవాహనం రోజు లాగానే బోయిన్ పల్లి మార్కెట్ పార్కింగ్ లో పార్కింగ్ చేసి షాపుకు వెళ్లి పోయాడు.తరువాత తిరిగి వచ్చేసరికి టూ వీలర్ వాహనం కన్పించకుండా పోయేసరికి లబో దిబో మంటూ కన్నీరుమున్నీరయ్యారు.చేసేది ఏమీ లేక తిరుమల గిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు.టూ వీలర్ చోరినీ ఛాలేంజ్ గా తీసుకున్న పోలీసులు రంగంలోకి దిగి రెండు బృందాలుగా ఏర్పడి నేర పరిశోధన చేశారు.అయితే చివరికి మిర్యాలగూడ ప్రాంతాల్లో నెంబర్ ప్లేట్ లేకుండా గుర్తు తెలియని వ్యక్తి ఆ వాహనాన్ని ఉపయోగిస్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు వేంటనే అతనిని అదుపులోకి తీసుకుని విచారించగా వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి.అనంతరం తిరుమల గిరి పోలీసులు కోర్టు ద్వారా పిటిషనర్ కి వాహనాన్ని అప్పగించారు.ఇది గతంమరి ఇప్పుడు పోయిన రెండు ద్విచక్ర వాహనాలు రికవరీ అవుతాయా.? చోరీకి పాల్పడ్డవ్యక్తులు పాత నేరస్తులైతే పోలీసులకు పని భారం తక్కువైతుంది.

# పోలీస్ యంత్రాంగం
# అధికార పక్షానికి కొమ్ముకాస్తోంది

- బీజేపీ కార్యకర్తలపై వరుస దాడులు జరుగుతున్నాయన్న బీజేపీ చీఫ్
- డీజీపీకి ఫిర్యాదు చేసిన రాంచందర్ రావు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో బీజేపీ కార్యకర్తలపై జరుగుతున్న వరుస దాడులను నిరసిస్తూ తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు డీజీపీ శివధర్ రెడ్డిని కలిశారు. పోలీస్ యంత్రాంగం అధికార పక్షానికి కొమ్ముకాస్తోందని ఆరోపిస్తూ ఆయన డీజీపీకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి పెరిగిన ఆదరణను చూసి ఓర్వలేకనే కక్షపూరితంగా దాడులకు దిగుతున్నారని మండిపడ్డారు. పోటీ చేయవద్దని హెచ్చరించినా ధైర్యంగా నిలబడిన బీజేపీ కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం రాజకీయ ప్రత్యర్థులే కాకుండా, సాక్షాత్తూ పోలీసులే దాడులకు పాల్పడటం దారుణమని ధ్వజమెత్తారు. గతంలో నల్గొండ ఎస్పీ, నిన్న పరిగి సీఐ బీజేపీ కార్యకర్తలపై భౌతిక దాడులు చేసిన ఘటనలను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. హోం శాఖను తన వద్దే ఉంచుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అరాచకాలపై తక్షణమే స్పందించాలని రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. పోలీస్ శాఖ అంతా కాంగ్రెస్ కార్యకర్తల విభాగంలా మారిపోయిందని ఆయన ఘాటుగా విమర్శించారు. అయితే, రాష్ట్ర డీజీపీ తమ ఫిర్యాదుపై సానుకూలంగా స్పందిస్తూ విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఒకవేళ విచారణలో న్యాయం జరగకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని కాంగ్రెస్ నాయకత్వానికి ఆయన హెచ్చరికలు జారీ చేశారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588